
ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
గురువారం 18 డిసెంబర్ 2025 - పేజీలు 10



# బిల్లుకో కొర్రీ...!


- ప్రీ ఆడిట్ విధానం
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఆడిటర్లు
- ఆంధ్రప్రదేశ్ దేవస్థానాల్లో అమల్లో ఉన్న ప్రీ-ఆడిట్ విధానం
- బిల్లుల కోసం టెండరాదారులు ఆలయానికి లీగల్ నోటీసులు



**పెదకాకాని, మేజర్ న్యూస్:** బిల్లుకు ఒక కొర్రి చొప్పున చూపిస్తూ బిల్లులు పాస్ చేయడంలో ఆడిటర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో ఆలయ నిర్వహణ తమ వల్ల కాదని అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఆలయాల నిర్వహణలో చెల్లించాల్సిన బిల్లులకు ఆడిట్ అధికారులు నిబంధనల పేరుతో కొర్రీలు వేయడంతో నెలల తరబడి బిల్లులు పొందాల్సిన టెండర్ దారులు ఎదురు చూస్తున్నారు. బిల్లులు చెల్లించాలని సిబ్బందిపై ఒత్తిడి తెస్తు న్నారు. ఆడిట్ కోసం పంపించిన బిల్లులు పదే పదే తిప్పి పంపడంపై విస్మయం వ్యక్తమవుతోంది. కోట్ల రూపాయలు బిల్లుల రూపంలో ఆగిపోవడం తో గత్యంతరం లేక టెండర్ దారులు శివాలయం

> "కార్తీక మాసంలో నెల రోజుల పాటు పారిశుధ్యకార్మికు లను అదనంగా నియమించాల్సి ఉంటుంది. ఆలయ అధికారులు వారికి కూడా వేతనాలు ఇవ్వ కుండా వేధిస్తున్నారు. బిల్లునూ నిబంధనల పేరుతో తిప్పి పంపిస్తు న్నారని టెండర్ దారులు ఆరోపిస్తున్నారు."

2 లో



# మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

- శ్రీచరణికి రూ.2.5 కోట్ల చెక్ అందజేసిన మంత్రి లోకేష్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మహిళల వన్డే ప్రపంచ కప్ లో అద్భుత ప్రదర్శన చేసిన రాష్ట్రానికి చెందిన మహిళా క్రికెటర్ శ్రీచరణికి కూటమి ప్రభుత్వం రూ. 2.5 కోట్ల నగదు ప్రోత్సహకాన్ని అందజేసింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణిని కలిసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వయంగా ఆమెకు చెక్ ను అందజేశారు. కడప జిల్లాకు చెందిన శ్రీచరణి అంతర్జాతీయ క్రికెట్ లో రాణిస్తున్నారు. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించింది. రూ. 2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500

2 లో

# పట్టు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

- పెండింగ్ స్టేట్ షేర్ నిధుల విడుదలతో పట్టు పరిశ్రమకు ఊపిరి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



2 లో

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం పట్టు రైతుల పక్షాన అండగా నిలిచి, గత ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ సహాయం అందక , నిర్లక్ష్యం పాలైన పట్టు రైతులకు పెండింగ్ నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సిల్క్ సమగ్ర2 పథకం కింద 202324, 202425 సంవత్సరాలకు సంబంధించిన వివిధ పథకం ల కోసం పట్టు పరిశ్రమల శాఖకు రాష్ట్ర వాటా (మ్యాచింగ్ స్టేట్ షేర్) గా రూ. 14 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ మొత్తంలో నుంచి రూ. 13 కోట్ల 75 లక్షల రూపాయలకు సంబంధించిన బిల్లులు గుంటూరు పే అండ్ అకౌంట్స్ కార్యాలయానికి సమర్పించగా, లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు

# లీగల్ ఎయిడ్ లో ఆఫీస్ సబార్డినేట్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ లో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఆఫీస్ సబార్డినేట్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎల్ఎస్ఏ చైర్మన్- కమ్ - ప్రిన్సిపల్ జిల్లా జడ్జి బి. సాయి కల్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నియామకం మొదటగా రెండు సంవత్సరాల కాలానికి లేదా అవసరం ముగిసే తేదీ వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగుతుందన్నారు. ఆఫీస్ సబార్డినేట్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత లేదా ఇంటర్ ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులన్నారు. వేతనం ఏక మొత్తంగా రూ. 15 వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థి 18 సంవత్సరాలు పూర్తిచేసి, 42 సంవత్సరాలు పూర్తికాకుండా ఉండాలని, ఎస్సీ / ఎస్టీ / బీసీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు., దివ్యాంగులు, మాజీ సైనికులకు నిబంధనల

2 లో

# మెయిన్ రోడ్ల స్వీపింగ్, ఉదయం 7 గంటలలోపే ఇంటింటి చెత్త సేకరణ జరగాలి



2 లో

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నగరంలో ఉదయం 7 గంటలలోపే మెయిన్ రోడ్ల స్వీపింగ్ పూర్తి కావాలని, 7 తర్వాత ఇంటింటి చెత్త సేకరణ జరగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం సంగడి గుంట, కాకాని రోడ్, వాసవి నగర్, సాయి నగర్, బస్టాండ్, నందివెలుగు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉదయం 7 గంటల తర్వాత ట్రాఫిక్ పెరుగుతుందని, కనుక

# పట్టు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. 202122 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న స్టేట్ షేర్ నిధులను క్లియర్ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం తమదని ఆయన స్పష్టం చేశారు. ఈ నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 13,663 మంది సిల్క్ రైతులు లబ్ధి పొందారని, మల్బరీ తోటల అభివృద్ధి, పట్టు పురుగుల పెంపక షెడ్లు, కిసాన్ నర్సరీలు, డిస్ఇన్‌ఫెక్టెంట్లు, రీరింగ్ పరికరాల సరఫరా, ట్విస్టింగ్ యూనిట్లు, బేసిన్ మౌంటెడ్ రీలింగ్ యూనిట్లు, ఐ ఎ ఆర్ ఎం కార్యక్రమాలు, ప్రైవేట్ గ్రెనేజ్‌ల ఏర్పాటు వంటి అనేక భాగాల కింద వ్యయం చేసినట్లు తెలిపారు. సకాలంలో నిధుల విడుదలతో పట్టు పరిశ్రమ రంగానికి కొత్త ఉత్సాహం లభించిందని, సిల్క్ రైతుల ఆదాయం పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పట్టు రైతులకు, పట్టు రీలర్లకు అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.


# కారు డ్రైవింగ్ లో మహిళలకు ఉచిత శిక్షణ

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** కారు డ్రైవింగ్ లో మహిళలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ యు. సందీప్ బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డి.ఆర్.డి.ఎ- వెలుగు సౌజన్యంతో వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ అందిస్తున్నామని వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు క్యూ.ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కారు డ్రైవింగ్ లో మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమన్ని వచ్చే మార్చి1వ తేదీ నుండి 31వ తేదీ వరకూ నెల రోజుల పాటు ఇవ్వడం జరుగుతుందని, మహిళలకు టైలరింగ్ లో ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే జనవరి 22 వరకు, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫిలో వచ్చే జనవరి 16 నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు., జూట్ ప్రొడక్ట్స్ లో వచ్చే జనవరి 22వ తేది నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సందీప్ తెలిపారు. ఈ ఉచిత శిక్షణకు 19 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు అందరూ అర్హులని చెప్పారు. శిక్షణ కాలంలో భోజనం, వసతి పూర్తిగా ఉచితంగా సమకూర్చడం జరుగుతోందని తెలిపారు. వివరాలకు 0863 – 2336912, 8125397953, 9700687696 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని లేదా గుంటూరు కొత్తపేట ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్ హెడ్ పోస్టాఫీస్ రోడ్ దగ్గరలో గల డోర్ నెం. 14-1-14లో ఉన్న శిక్షణ సంస్థను సంప్రదించాలని ఆయన కోరారు.

# పెన్షనర్ల పితామహులు డీఎస్ నకారా సేవలు చిరస్మరణీయం

-ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు -మంగళగిరిలో డీఎస్ నకారా విగ్రహావిష్కరణ





**మంగళగిరి, మేజర్ న్యూస్:** రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ విధానం తీసుకువచ్చేందుకు కృషిచేసిన డీఎస్ నకారా సేవలు చిరస్మరణీయమని ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు అన్నారు. నగరంలోని పెన్షనర్స్ హోమ్ లో జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం పెన్షన్ పితామహులు డీఎస్ నకారా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల అసోసియేషన్ సభ్యులు నకారా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలు అందించినా వారికి పెన్షన్ లేకపోవడంతో దివంగత డీఎస్ నకారా తన కర్తవ్యంగా న్యాయస్థానంకు వెళ్లారన్నారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యశ్వంత్ రావు చంద్ర చూడ్ అందించి 1982 డిసెంబర్ 17న చారిత్రాత్మక తీర్పు వెలువరించారన్నారు. అప్పటినుంచి పెన్షనర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. పెన్షన్ పితామహులు డీఎస్ నకారా విగ్రహాన్ని రాష్ట్రంలోనే మొట్టమొదటిగా మంగళగిరిలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే పిచ్చయ్య, కృష్ణయ్య, ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ మంగళగిరి శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వింతా గోపిరెడ్డి, పట్టెం సత్యనారాయణ లతో పాటు పలువురు పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.అదే విధంగా మంగళగిరి ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో బుధవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు అధ్యక్షత వహించారు. సభలో 70 సంవత్సరాలు ఉన్న ఆరుగురు, 80 సంవత్సరాల వయసున్న ఇద్దరు పెన్షనర్లను సన్మానించారు. అదేవిధంగా అసోసియేషన్ కార్యాలయం ఆధునీకరణకు లక్ష 11 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన అసోసియేషన్ ప్రతినిధి శ్రీమతి ఎస్ రంగమ్మ ను కూడా అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. పెన్షనర్స్ డే విశిష్టతను, పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పలువురు అసోసియేషన్ నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం పకీరయ్య, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ తాతా కోటయ్య, తోట సాంబశివరావు, అసోసియేషన్ నాయకులు పీ పావనరావు, వీకే గోవర్ధనరావు, ఎమ్మెస్ కే శ్రీధర్, గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, ఎస్ తుకారం, ఎస్ ఎస్ శంకరరెడ్డి, నాంచారయ్య, యు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ ఎయిడ్ లో ఆఫీస్ సబార్డినేట్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**మొదటి పేజీ తరువాయి**

ప్రకారం 10 సంవత్సరాలు వయో సడలింపు ఉంటుందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను చైర్మన్, డీఎల్ఎస్ఏ-కమ్-ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, గుంటూరు వారికి ప్రత్యక్షంగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపాలని, నిర్దిష్ట ప్రొఫార్మా ప్రకారం దరఖాస్తు పత్రం, ఒక సెట్ స్వీయ ధృవీకరించిన ఫోటో, విద్యా, సాంకేతిక అర్హతల ఫోటోకాపీలు, సరిపడా తపాలా స్టాంపుతో కూడిన స్వీయ చిరునామా కవర్‌ను జతచేసి జనవరి 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అందేలా సమర్పించాలన్నారు.నిర్దిష్ట గడువు తేదీ తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించడం జరగదని, పరిగణనలోకి తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు. తపాలా లేదా ఇతర సేవల వల్ల కలిగే ఆలస్యానికి ఈ కార్యాలయం ఎలాంటి బాధ్యత వహించదన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు ఉండవని స్పష్టం చేశారు. ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు అందిన పక్షంలో, అర్హతల ఆధారంగా వాటిని షార్ట్‌లిస్ట్ చేసే హక్కు డి.ఎల్.ఎస్.ఏ చైర్మన్ కు ఉందని, దరఖాస్తులు పరిశీలించిన అనంతరం అర్హులైన అభ్యర్థులకు స్కిల్ టెస్ట్, మౌఖిక ఇంటర్వ్యూకు హాజరుకావాల్సిన తేదీ, సమయాన్ని తెలియజేస్తూ రిజిస్టర్డ్ పోస్టు/ వాట్సాప్ / ఇ -మెయిల్ ద్వారా కాల్ లెటర్లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. నియామక విధానం, ఎంపిక ప్రక్రియ దరఖాస్తుల ఆధారంగా ఏ తుది నిర్ణయమైనా తీసుకునే అధికారం డీఎల్ఎస్ఏ చైర్మన్- కమ్ - ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కు ఉంటుందన్నారు. నియమిస్తున్న వ్యక్తి సేవలు పూర్తిగా తాత్కాలికమైనవని, ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ / ఏపీ ఎస్ ఎల్ ఎస్ ఏ ఆదేశాల ప్రకారం పథకాన్ని నిలిపివేయాలని లేదా నిధులను నిలిపివేయాలని సూచించిన సందర్భంలో, లేదా పనితీరు ప్రమాణాలు లేదా ఇతర కారణాల వల్ల, ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే సేవలను ఎప్పుడైనా నిలిపివేయవచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థి సెక్రటరీ, డీఎల్ఎస్ఏ, గుంటూరు వారితో ఒప్పందం చేసుకోవాలన్నారు. రాత పరీక్ష / మౌఖిక ఇంటర్వ్యూకు హాజరవ్వడానికి ఎలాంటి టీఏ/డీఏ చెల్లించడం జరగదని స్పష్టం చేశారు.

# బిల్లుకో కొర్రీ..!

**మొదటి పేజీ తరువాయి**

చరిత్రలోనే తొలిసారి ఆలయానికి నోటీసులు పంపించారు. బిల్లులు మంజూరు చేయకపోవడంతో టెండర్దారులకు సమాధానం చెప్పలేక సిబ్బంది. తలలు పట్టుకుంటున్నారు. పెదకాకాని శ్రీ మల్లేశ్వ రస్వామి దేవస్థానంలో సంవత్సరంలో నిర్వహించే పెద్ద పండుగలు మహా శివరాత్రి, కార్తికమాస ఉత్సవాలు ఉన్నాయి. ఈ పండుగల నిర్వహణ పురస్కరించుకుని మహా శివరాత్రి 11 రోజులు, కార్తిక మాసం నెల రోజుల పాటు ఆలయానికి వచ్చిన భక్తులందరికీ ఉదయం. సాయంత్రం అన్నప్రసాదాలు పంపిణీ చేస్తుంటారు. ఆరు నెలలుగా పెదకాకాని శివాలయం నుంచి సుమారు రూ.1.50 కోట్లు చెల్లింపులు పెండింగ్లో ఉన్నాయి. టెండర్ దారులకు, పారిశుద్ధ్య కార్మికులకు, సరుకులు సరఫరా చేసిన వారికి, పందిళ్లు ఏర్పాటు, ఫ్లవర్ డెకరేషన్, వాటర్ బాటిళ్లు సరఫరా, పాలు, నెయ్యి, కూరగాయలు వంటి అంశాలకు సంబంధించిన బిల్లులు ఒక్కొక్కరికీ లక్షల్లో చెల్లించాల్సి ఉంది. అయితే బిల్లులను ప్రీ ఆడిట్ చేయాల్సిన ఆడిటర్లు ఏదో ఒక వంక చెప్పి నిబంధనల పేరుతో తిప్పి పంపిస్తున్నారని టెండర్దారులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో దేవస్థానాల పరిపాలనా క్రమంలో ప్రభుత్వ నియంత్రణలో అమలులోకి తీసుకు వచ్చిన ప్రీ-ఆడిట్ విధానం ఆచరణలో దేవస్థానాల కార్యనిర్వాహణాధికారులు, టెండరుదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రీ-ఆడిట్ విధానం ప్రకారం దేవస్థానంలో ఏ ఖర్చు చేయాలన్నా ముందుగా ఆడిట్ విభాగం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఇది మొదట్లో ఆర్థిక అవినీతిని అరికట్టే ఉద్దేశంతో తీసుకొచ్చిన చర్య అయినా, వాస్తవ పరిస్థితుల్లో ఈ విధానం పనుల వేగాన్ని గణనీయంగా తగ్గిస్తోంది. చిన్నచిన్న అవసరాలకు కూడా అనుమతుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి, ఆత్యవసర పనులు సకాలంలో పూర్తికాక నత్తనడక నడుస్తున్నాయి. దీనిపై ఆలయ డిప్యూటీ కమిషనర్ గోగినేని లీలాకుమార్ను వివరణ కోరగా టెండర్దారులకు బిల్లులు కోసం ఆడిట్ కు పంపించగా ఆ బిల్లులు ఏదో ఒక సాకుతో రిజక్ట్ అవుతున్నాయని సమాధానం ఇచ్చారు.

# మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

**మొదటి పేజీ తరువాయి**

గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం 7 గంటలలోపే మెయిన్ రోడ్ల స్వీపింగ్, ఇంటింటి చెత్త సేకరణ జరగాలి

**మొదటి పేజీ తరువాయి**

ఆ సమయంలోపే మెయిన్ రోడ్ల శుభ్రం పూర్తి అయ్యేలా కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజారోగ్య కార్మికులు ఇంటింటి చెత్త సేకరణకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా తడిపొడిగా వేరుగా ఇవ్వాలని గృహస్తులకు తెలియచేయాలన్నారు. సంగడి గుంట లాంచెస్టర్ రోడ్ పై బిర్యానీలు వండుతూ రోడ్ల పై గోతులకు కారణం అవుతున్న వాటిని తొలగించాలని, పునరావృతం చేస్తే భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఒమేగా హాస్పిటల్ వెనుక రోడ్ లో పిజిఆర్ఎస్ లో అందిన ఫిర్యాదు మేరకు పరిశీలించి, ఆయా నిర్మాణాలకు ఆస్తి పన్ను విధించాలని, ప్లాన్ లేకుంటే తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. వాసవి నగర్, సాయి నగర్, నందివెలుగు రోడ్ ల్లో ప్రజల నుండి వివిధ వేదికల ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, డ్రైన్ల, కచ్చా రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నంది వెలుగు రోడ్ లో రైల్వే ట్రాక్ నుండి జాతీయ రహదారి వెంబడి డ్రైన్, రోడ్ ఆక్రమణలను తొలగించాలన్నారు. శాంతి నగర్ వైపు పీకలవాగు పై కల్వర్ట్ నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని డిఈఈ వెంకటరమణను ఆదేశించారు. బస్టాండ్ దగ్గరలోని ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఖాళీ స్థలంలో బిటి రోడ్ నిర్మాణం చేపట్టాలని, నగరంలో జంక్షన్లలో ఉన్న ప్రతి ఫౌంటేను వర్కింగ్ లో, కమ్యూనిటి, పబ్లిక్ టాయ్ లెట్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటన డిఈఈలు కళ్యాణరావు, హనీఫ్, వెంకటరమణ, ఆర్ఓ సాదిక్ బాష, ఎస్ఎస్ సాంబయ్య, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.







# క్రీడలతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం

**- మహోత్సవ్‌తో విద్యార్థులకు నూతన అనుభవం - విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్**

**- సత్తెనపల్లిలో వైభవంగా ముగిసిన బాల మహోత్సవ్ విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేత**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** క్రీడలతో క్రమశిక్షణ శారీరక దారుఢ్యం, ఆత్మవిశ్వాసం తో పాటు క్రీడాకోటాలో ఉద్యోగం కూడా సంపాదించే అవకాశం ఉంటుందని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం పట్టణం సుగాలి కాలనీలోని జడ్పీ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన విజ్ఞాన్ బాల మహోత్సవ్ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ జీవితంలో ఏవైనా కొత్తవి నేర్చుకోవడానికి ఆలస్యం చేయరాదని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ప్రతి విద్యార్థి కూడా ఏదో ఒకటి సాధించేలా ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. చదువుకే పరిమితం అవ్వకుండా యోగ, సంగీతం, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ముందు వరుసలో ఉండాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఫిజికల్ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రోజులో కనీసం ఒక గంటైనా గ్రౌండ్‌లో ఆటలు ఆడాలన్నారు. వాకింగ్, స్విమ్మింగ్, డాన్సింగ్ లేదా జిమ్‌లోనైనా పాల్గొనాలన్నారు. యువతలో అంతర్లీనంగా సృజనాత్మక శక్తులు ఉంటాయని, ఈ సృజనాత్మకతను వెలికి తీయడానికే ఈ మహోత్సవాలన్నారు. చదువు అంటే పుస్తకాలు ఒక్కటే కాదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పాఠ్యాంశాలేనన్నారు. యువత తమ సహజ శక్తులను దేశ ప్రయోజ నాలకు ఉపయోగించాలన్నారు. జోన్ విజ్ఞాన్ బాల మహోత్సవ్ విజేతలువిజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా విద్యార్థులకు జూనియర్స్ (అండర్14), సీనియర్స్ (అండర్17) విభాగాల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, చెస్, 100 మీటర్లు, 800 మీటర్లు, 4"100 మీటర్ల రిలే, లాంగ్‌జంప్, షాట్‌పుట్ వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలతో పాటు మెమోంటోలను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, జడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జీ. కోటేశ్వరరావు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ షేక్ రియాజ్, విజ్ఞాన్స్ వర్సిటీ ఫిజికల్ డైరెక్టర్లు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**- ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ**

**వినుకొండ మేజర్ న్యూస్:** ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 35 అర్జీలు వచ్చాయి వినుకొండ పట్టణముతోపాటు గ్రామాల్లో పింఛన్లు, భూ సమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు పొందిందన్నారు.



# నల్లగా ఉన్నవాని వేధిస్తున్న భర్త.. అత్తగారింట దీక్షకు దిగిన కోడలు

**వినుకొండ మేజర్ న్యూస్:** నల్లగా ఉన్నావంటూ భార్యను వేధిస్తున్న భర్తఅదనపు కట్నం కోసం అత్తమామల ఒత్తిడిఇంటి నుంచి గెంటేయడంతో అత్తింటి ముందు బాధితురాలి నిరసనభర్త, అత్తమామలపై కేసు నమోదు చేసిన పోలీసులుపల్నాడు జిల్లా వినుకొండలో ఓ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. నల్లగా ఉన్నావంటూ భర్త, ఇంట్లోకి అడుగుపెట్టాక అశుభాలు జరుగుతున్నాయంటూ అత్తామామలు ఓ నవవధువును తీవ్రంగా వేధించారు. కట్నం సరిపోలేదంటూ ఇంటి నుంచి గెంటేయడంతో, బాధితురాలు న్యాయం కోసం అత్తింటి ముందు నిరసన దీక్షకు దిగింది. వివరాల్లోకి వెళితే.. వినుకొండ మండలం నడిగడ్డకు చెందిన గోపి లక్ష్మికి, వినుకొండ పట్టణానికి చెందిన కోటేశ్వరరావుతో ఈ ఏడాది జూన్ 4న వివాహం జరిగింది. వివాహ సమయంలో గోపి లక్ష్మి తల్లిదండ్రులు రెండు ఎకరాల పొలం అమ్మి రూ. 12 లక్షల నగదు, 25 సవర్ల బంగారాన్ని కట్నంగా ఇచ్చారు. పెళ్లయిన రెండు నెలల పాటు వీరి కాపురం సజావుగానే సాగింది. ఆ తర్వాత అసలు వేధింపులు మొదలయ్యాయి. భర్త కోటేశ్వరరావు "నల్లగా ఉన్నావు" అంటూ హేళన చేయడం ప్రారంభించాడు. అత్తమామలు వెంకటేశ్వర్లు, శేషమ్మ కూడా అదనపు కట్నం తేవాలంటూ ఒత్తిడి తెచ్చారు. ఈ విషయంపై పెద్దమనుషులతో మాట్లాడించినా ఫలితం లేకపోయింది. చివరికి ఆమెను ఇంటి నుంచి బయటకు పంపించేశారు. దీంతో తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గోపి లక్ష్మి తన అత్తింటి ముందు ఆందోళన చేపట్టారు. ఆమె నిరసన తెలుపుతుండగానే ఇంట్లోవాళ్లు తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆమె భర్త, అత్తమామలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు.





# ప్రభుత్వ పాఠశాలల్లో కూచిపూడి నృత్య శిక్షణకు ఏర్పాట్లు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ ఆదేశాలమేరకు బాల్ కార్పొరేషన్- అనంత ఆనంద ట్రస్ట్ సహకారం తో ఇకపై మంగళగిరి ప్రభుత్వ పాఠశాలలో కూచిపూడి నృత్యం నేర్పుంచనున్నారు, నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉన్న కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి వారంలో ఒకరోజు కూచిపూడి నృత్యం నేర్పనున్నారు, విద్యార్థులు చదువుతో పాటు కళలలో కూడా రాణించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, ఆ లక్ష్యానికి అనుగుణంగా బాల్ కార్పొరేషన్, అనంత ఆనంద ట్రస్ట్ లు పనిచేస్తాయని ట్రస్ట్ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రి లోకేష్ కు ధన్యవాదములు తెలిపారు.



# కుల మతాలకు అతీతంగా భారతీయులంతా కలిసి పోరాటం వల్లే దేశ స్వతంత్రం

**గురజాల మేజర్ న్యూస్:** కులమతాలకు అతీతంగా భారతీయులంతా కలిసి పోరాడటం వల్లే దేశ స్వాతంత్రం సిద్ధించిందని గురజాల నగర పంచాయతీ చైర్మన్ షేక్ బడే జానీ అన్నారు గురజాల సిపిఐ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలచిన ఫజలుల్లా ఖాన్, షేక్ మదీనా పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బడే జాని మాట్లాడుతూ దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, ఐకమత్యం ద్వారానే ఆ శక్తుల్ని విచ్చిన్నం చేయాలని పిలుపునిచ్చారు .మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఆనాడు బ్రిటిష్ అధికారి ఫజలుల్లా ఖాన్ ,బ్రిటిష్ పోలీస్ షేక్ మదీనా దేశభక్తితో సహాయం అందించారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మాలపాటి రత్నాకర్, స్మైల్ ఫౌండేషన్ నిర్వాహకులు గుండా కాశీ విశ్వనాథం , కౌన్సిలర్ బండి రవి ,మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్వలి ,షేక్ సైదా, షేక్ రోషన్, సీనియర్ జర్నలిస్టు సుబ్రహ్మణ్యం, ఎస్ఎఫ్ఐ నాయకులు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 వరకు రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలు

**- యువజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్.భరణి**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుండి 20 వ తేదీ వరకు మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు యువజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్. భరణి ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా, వడ్డేశ్వరం లోని కె.ఎల్. విశ్వవిద్యాలయం, వేదికగా ఈ కార్యక్రమాలు జరుగనున్నాయన్నారు. యువతలో సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఉత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయిలో ఎంపికైన యువతీ యువకులు వివిధ సాంస్కృతిక, కళాత్మక మరియు సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొననున్నారన్నారు. ప్రతి జిల్లాలో ఎంపికైన ప్రతిభావంతులైన యువతకు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో భాగంగా జానపద నృత్యాలు, జానపద గీతాలు, శాస్త్రీయ నృత్యాలు, శాస్త్రీయ సంగీతం, నాటకాలు, చిత్రలేఖనం, కవిత్వం, కథా రచన, ప్రసంగం, క్విజ్, ఫోటోగ్రఫీ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో విజేతలైన యువతీ యువకులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ఎంపికైన విజేతలను జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కూడా కల్పించనున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా కలెక్టర్లు, యువజన సేవల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని యువజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్. భరణి ఆ ప్రకటనలో తెలిపారు.

# రెండు నెలల్లో పల్నాడుకు హాల్టు





**పెదకూరపాడు మేజర్ న్యూస్:** రెండు నెలల్లో పల్నాడు ఎక్స్ప్రెస్ కు హాల్టు కల్పిస్తామని దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కొంకా రాధా హామీ ఇచ్చారు. బుధవారం స్థానిక రైల్వే స్టేషన్‌కు ఆమె వసతులు సమస్యలు తెలుసుకోవడానికి పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమల్ల రమేష్, అరసం కార్యదర్శి కె శరత్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్రావు, టిడిపి మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, పిడిఎఫ్ కన్వీనర్ దర్శి శేషారావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. సుమారు గత 18 నెలల నుంచి పల్నాడు ఎక్స్ప్రెస్, రేపల్లె నుండి సికింద్రాబాద్ వెళ్లే ఫాస్ట్ ప్యాసింజర్ రైలు కోసం ఉద్యమాలు చేసిన విధానాన్ని వివరించారు. స్థానిక రైల్వే సమస్యలు తెలిపారు. రాధ మాట్లాడుతూ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్నామన్నారు. సంక్రాంతిలోపు పల్నాడు ఎక్స్ప్రెస్ కు హాల్ట్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. కనీసం రెండు నెలల్లోపు గ్యారెంటీగా ఆగుతుందన్నారు. ట్రైను హాల్టు కల్పించిన తర్వాత మరోసారి వస్తానన్నారు. ఇంకా పలు అంశాలపై ఆమె చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ ఆంధ్ర ప్రసాదు, డిసీ చైర్మన్ వల్లమూడి అప్పారావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, మద్దినేని సత్యం, మాజీ ఎంపీటీసీ షేక్ ముంతాజ్, షేక్ మిలట్రీ మౌలాలి, కంచర్ల సుధాకర్, పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ఫార్మా డి మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు ఈనెల 12వ తేదీ ప్రకటించిన ఫార్మా డి మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మా డి మొదటి సంవత్సరం పరీక్షలలో 33 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 30 మంది డిస్టింక్షన్ లోను, ఇద్దరు ఫస్ట్ క్లాస్ లోనూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 1100 మార్కులకు గాను వెలగపూడి గీతా కృష్ణ 983 మార్కులతో ప్రథమ స్థానం లోను, వెలగల సరోజ అన్నపూర్ణ 980 మార్కులతో ద్వితీయ స్థానం లోను నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు , కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు , ఫార్మా డి. డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. ప్రత్యూష, హెచ్.ఓ.డి. డాక్టర్ ఎన్. హేమకుమారి తదితర అధ్యాపకులు తమ అభినందనలను తెలియచేశారు.

# పతకాలు సాధించిన పోలీసులను అభినందించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైం, మేజర్ న్యూస్:** గత నెల 30వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించిన "సంధ్య మెరైన్స్ వైజాగ్ మారథాన్ – 2025" అనే మారథాన్ పరుగు పందెంలో ఇరువురు పోలీసులు ప్రతిభ చూపించారు. నల్లపాడు పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా పనిచేస్తున్న ఖ.రాజశేఖర్ బాబు 21 కి.మీ. పరుగు పందెంను గం.2.15 ని.లలో, జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డ్ గా పనిచేస్తున్న జి. కృష్ణ కిషోర్ 32 కి.మీ. పరుగు పందెంను కేవలం గం.3.28ని.లలో పూర్తి చేసి, మెడల్స్ సాధించారు. దాదాపు 10 వేల మంది పాల్గొన్న ఈ పరుగు పందెంలో గుంటూరు జిల్లా పోలీస్ విభాగం నుండి ఈ ఇరువురు పాల్గొని పరుగు పందెంను పూర్తి చేసి, మెడల్స్ సాధించారు. అదే విధంగా అక్టోబర్ 2వ తేదీన విజయవాడలో నిర్వహించిన "స్వచ్ఛథాన్ 2025 – హాఫ్ మారథాన్" అనే పరుగు పందెంలో పాల్గొని ఇరువురు 21 కి.మీ.మారథాన్ పరుగును 2 గంటల్లో పూర్తి చేసినారు. దాదాపు 2000 మంది పాల్గొన్న ఈ హాఫ్ మారథాన్ పరుగులో పాల్గొని కేవలం 2 గంటల్లోనే పరుగును పూర్తి చేసి మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ఏఎస్సై రాజశేఖర్ బాబు, హోంగార్డు కిషోర్లు ను జిల్లా ఎస్పీ అభినందించి, జిల్లా పోలీసులుగా మీరు ఈ పరుగును పూర్తి చేయడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ప్రోత్సహించారు.



## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

**యద్దపాడు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన యద్దపాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం మండలస్థాయి సైన్స్ ఫెయిర్ జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.వివిధ పాఠశాల ల నుండి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక పరిశోధన ప్రదర్శనలను ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు ఆసక్తి గా పరిశీలించారు.వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ప్రాంగణ ఎంపికల్లో విజ్ఞాన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు శివారు పెదపలకలూరు విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఈ4యు క్యాంపస్ డ్రైవ్ లో మొత్తం 26 మంది విద్యార్థులు అర్హత సాధించారు. వారికి వార్షిక వేతనం రూ.2.4 లక్షలు గా కంపెనీ ప్రకటించినట్లు ఆమె సూచించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ శ్రీకృష్ణ దేవరాయలు, సీఈవో మేఘన, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనురాధ, అధ్యాపకులు అభినందించారు.

## మణిపూర్‌లో జరిగిన ఆటల పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థి విజయకేతనం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** శ్రీ చైతన్య విద్యాసంస్థలు నాణ్యమైనవిద్యను అందించడంతోపాటు రాష్ట్ర సరిహద్దులు దాటి వివిధ క్రీడారంగాలలో శ్రీ చైతన్య విద్యార్థులు విజయకేతనం ఎగరవేస్తున్నట్లు శ్రీ చైతన్య కళాశాలల ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ ఈమని దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. తమ విద్యార్థులు ర్యాంకులు సాధించడంతోపాటు ఆటపాటలలోను మేటి గానే నిలుస్తున్నారని శ్రీ చైతన్య కళాశాలల ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ ఈమని దుర్గా ప్రసాద్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మణిపూర్ లో జరిగిన నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్షిప్స్ ఎన్నికైన దానియేలు నిహాల్, అయన అభినందనలు తెలిపారు. నిహాల్ తమ కళాశాలలో సీనియర్ ఇంటర్ మహతి క్యాంపస్ లో చదువుతున్నట్లు వారు వెల్లడించారు. మణిపూర్ లో 4-1-26 శ 8-1-26 వరకు జరిగే పోటీలలో పాటిస్పేట్ చేయబోతున్నట్లు వారు వెల్లడించారు. ఇప్పటికే అండర్ 19 విభాగాలలో రెండు మెడల్స్ సాధించినట్లు వారు వివరించారు. తమ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తున్నట్లు ఆయన చెప్పారు. మిగిలిన కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలకు ధీటుగా శ్రీ చైతన్య విద్యాసంస్థలలో అన్ని విభాగాలలోనూ ధీటైన శిక్షణతో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. శ్రీచైతన్య విద్యాసంస్థలు గుంటూరు లో స్థాపించి 25సంవత్సరాలు పూర్తిచేసుకుని విజయవంతంగా ముందుకు ప్రత్యేక గుర్తింపుతో ప్రయాణం చేస్తుందన్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో ర్యాంకులు ఇస్తూ విద్యార్థులలోనూ క్రీడా స్ఫూర్తిని కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు.



# జస్విడ్ క్రయో టెక్నాలజీ సంస్థకు మూడు అంతర్జాతీయ ప్రాజెక్ట్‌లు


**- జస్విడ్ క్రయో టెక్నాలజీ సంస్థ నూతక్కి వినోద్ కుమార్**




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థాపించిన అతి తక్కువ కాలంలోనే ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణరహిత ఇంధన ఉత్పత్తి కి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు మూడు అతిపెద్ద అంతర్జాతీయ సంస్థల కు సంబంధించిన ప్రాజెక్టులను పొందటం జస్విడ్ క్రయో టెక్నాలజీ సంస్థ కు గర్వకారణం అని ఆ సంస్థ సీఈవో నూతక్కి వినోద్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచం మొత్తం పర్యావరణరహిత ఇంధనం వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో గత ఐదు సంవత్సరాలు క్రితం మంగళగిరి కాజా గ్రామంలో స్థాపించిన జస్విడ్ క్రయో టెక్నాలజీ సంస్థ ప్రస్తుతం ప్రపంచ అగ్రగామి దేశమైన అమెరికాలోని పోర్ట్ ఆపరేషన్స్ కు సంబంధించి 4000 కిలోల మొబైల్ లిక్విడ్ హైడ్రోజన్ బంకరింగ్ స్టేషన్ ప్రాజెక్టు, యూరోపియన్ కి సంబంధించిన టైర్ల నుండి 25 టన్నుల హైడ్రోజన్ జనరేషన్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టు తో పాటు వేస్ట్ ప్లాస్టిక్, వ్యర్థాలతో తయారు చేసే 25000 టన్నుల మొదటి గ్రీన్ ఫీల్డ్ బ్లూ హైడ్రోజన్ జనరేషన్ ప్లాంట్ ప్రాజెక్టు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని వినోద్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా భవిష్యత్ తరాలకు పర్యావరణరహిత ఇంధనాన్ని పూర్తిస్థాయిలో అందించాలనే లక్ష్యంతో ప్రపంచం ఎదుర్కొంటున్న ఇంధన సమస్యను అధిగమించేందుకు భారతదేశంలోని మొట్ట మొదటిసారిగా జస్విడ్ క్రయో టెక్నాలజీ సంస్థ తమ కార్యకలాపాలను నిర్వహిస్తుందని తెలిపారు. పర్యావరణ రహిత ఇంధన వనరులు లిక్విడ్ న్యాచురల్ గ్యాస్ ద్రవరూప ఆక్సిజన్, క్రయోజెనిక్, ఉత్పత్తి నిల్వలకు అవసరమయ్యే కంటైనర్లు, రవాణా కిట్లు, స్టోరేజ్ ట్యాంక్ ల కు అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానాన్ని జస్విడ్ క్రయో టెక్నాలజీ సంస్థ అందించడం జరుగుతుందన్నారు. జస్విడ్ క్రయో టెక్నాలజీ సంస్థ రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో హైడ్రోజన్, క్రయోజెనిక్, సస్టైనబుల్ ఎనర్జీ సిస్టం కి సంబంధించిన నూతన టెక్నాలజీని ఆవిష్కరించడంలో భారతదేశం నుండి ప్రపంచానికి పరిచయం చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లూథరన్ ప్రార్థన మందిరం

## పెయింటింగ్‌కు రూ.25 వేల విరాళం



మంగళగిరి మేజర్ న్యూస్ : రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ స్ఫూర్తితో మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలోని లూథరన్ ప్రార్థన మందిరం పెయింటింగ్ ఖర్చుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు రూ.25వేల విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని ప్రార్థన మందిరం పెద్దలకు ఆయన చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల హరిదాసు మాట్లాడుతూ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో నియోజకవర్గంలోని అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని హరిదాసు తెలిపారు. సామాజిక ఐక్యత, సర్వమత సమభావమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు ఎమ్మెల శ్రీనివాస్ రావు, కర్రి భాస్కర్ రావు, కర్రి అబ్రహం, కర్రి పరిశుధ రావు, అడగొప్పుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా ఉండాలి అంటే హెల్మెట్ ధరించాలి

**- సీఐ ప్రభాకర్**



వినుకొండ మేజర్ న్యూస్ : వినుకొండ ప్రజలకు మరియు వినుకొండ పోలీస్ స్టేషన్ పరిధి లోని గ్రామ ప్రజలకు మరియు నియోజకవర్గ గ్రామ ప్రజలకు వినుకొండ పోలీస్ స్టేషన్ సి ఐ వారు ముఖ్య విజ్ఞప్తి నేషనల్ హైవే రోడ్డు మరియు ఇతర రోడ్డు ల పై ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నందువలన ప్రతి రోజు ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ జరుగుతుంది దాన్లో భాగంగా ప్రధానంగా హెల్మెట్స్ వాడ కుండా ఉండే వాళ్ల మీద ఎక్కువ కేసులు రాయడం జరుగుతుంది. దయవుంచి ప్రమాదాల భారీ పడకుండా ఉండే ప్రమాదాల నిమిత్తం ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించవలసిందిగా కోరుతున్నాము డ్రంక్ అండ్ డ్రైవ్ అలాగే సెల్ఫోన్ డ్రైవింగ్ పై కూడా కేసులు రాయడం జరుగుతుంది కావున ప్రజలందరూ గమనించి ఎవరు కూడా ప్రమాదాలు భారీ పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించవలసిందిగా కోరుతున్నాను ప్రతిరోజు పల్నాడు ఎస్పి సూచనలు ప్రకారము ఈ స్పెషల్ చేయడం జరుగుతోంది కావున ప్రజలందరూ గమనించి తగిన సూచనలు పాటించవలసిందిగా కోరుచున్నాము.


# పెన్షనర్లకు అభినందనలు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : వరల్డ్ పెన్షనర్స్ డే సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలో పలువురు పెన్షనర్లకు అభినందనలు తెలపటం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు షేక్ హసన్, ఏఐటీయూసీ నాయకులు మక్కెన పున్నారావు, ఎస్ టి యు నాయకులు బిజీ కే మాస్టార్ లను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిడుగురాళ్ల మండల శాఖ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో ఘనంగా అభినందించటం జరిగింది.

## వైయస్సార్సీపి అభిమానులు తరలి రండి

**- అంబటి. మురళీకృష్ణ**



పొన్నూరు మేజర్ న్యూస్ : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకువ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ప్రతులను అందించేందుకు తాడే పల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిరా వాలని వైఎస్సార్ సీపీ పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. వైయస్ఆర్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 18వ తేదీన గురువారం రాష్ట్ర గవర్నర్ కు అందజేయనున్న నేపథ్యం లో జగనన్న వెంట నడిచేందుకు ప్రజా ప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు పార్టీ కేంద్ర కార్యాల యానికి అందరూ చేరుకుని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని అంబటి. మురళీకృష్ణ కోరారు.

# ఫిబ్రవరిలో వికసిత్ భారత్ - స్వర్ణాంధ్ర సదస్సు

**- ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో నిర్వహించాలని నిర్ణయం**





మంగళగిరి మేజర్ న్యూస్ : భారత్ సుస్థిర అభివృద్ధిని కాంక్షిస్తూ రామన్న ఫిబ్రవరి మాసంలో ఎస్ఆర్ఎం విద్యా సంస్థల సమన్వయంతో 'వికసిత్ భారత్– స్వర్ణాంధ్ర సాధన' పేరిట జాతీయ స్థాయిలో సదస్సు నిర్వహించనున్నామని 20 సూత్రాల కార్యక్రమాల (వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర) అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయానికి వచ్చేసిన ఆయన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్, (గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రీసెర్చ్) ప్రొఫెసర్ డి నారాయణరావులతో సమావేశమయ్యారు. ప్రధాని మోదీ సంకల్పం వికసిత్ భారత్ స్ఫూర్తి తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమైన స్వర్ణాంధ్ర సాధన దిశగా ఈ సదస్సులో విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల భాగస్వామ్యం అనే అంశంపై ఫిబ్రవరి నెలలో జాతీయ స్థాయి సదస్సును నిర్వహించనున్నామని లంకా దినకర్ వివరించారు. ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ వేదికగా దేశంలోని వివిధ విద్యా సంస్థలు, శాస్త్ర సాంకేతిక మరియు విద్యా రంగంలో నిష్ణాతులైన వారితో కలిసి ఈ సదస్సును నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులను ఆహ్వానించనున్నామని దినకర్ పేర్కొన్నారు. విద్య, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ గా గడిచిన ఏడాది కాలంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను, ప్రాజెక్టులను సమక్షిస్తూ అవసరమైన సూచనలు ప్రభుత్వానికి అందజేస్తున్నామని వివరించారు. రాబోయే సంవత్సరం ఫిబ్రవరిలో ఈ సదస్సును నిర్వహించడం జరుగుతుందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రగతి ని, పరిశోధనలు, విద్యార్థులకు కల్పించిన సదుపాయాలను వైస్ ఛాన్సలర్ సతీష్ వివరించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను సదస్సుకు ఆహ్వానించాలని గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి నారాయణరావు కోరారు. ఫిబ్రవరి మూడు, నాలుగు వారాలు సదస్సు నిర్వహణకు అనుకూలంగా ఉన్నాయనిరిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ కల్లూరి పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రితో సంప్రదించి సదస్సు నిర్వహణకు అనుకూలమైన తేదీని తెలియపరుస్తామని లంకా దినకర్ బదులిచ్చారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, ప్రొఫెసర్ నారాయణరావులు ముఖ్య అతిథి లంకా దినకర్ కు పుష్పగుచ్ఛాన్ని అందించి దుశ్శాలువాతో సత్కరించారు, ఈ సమావేశంలో సీఎఫ్ ఏవో సుమ, డీన్ రంజిత్, డైరెక్టర్లు పంకజ్, అనూప్ సింగ్, ప్రొఫెసర్ సునీత, మహేష్, తదితరులు పాల్గొన్నారు.


# మైనార్టీ కమిషన్ లో కొందరు ఉద్యోగుల పని తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తోంది

- ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలి
- క్రైస్తవ ఐక్యవేదిక ప్రతినిధుల డిమాండ్




మంగళగిరి మేజర్ న్యూస్ : మైనార్టీ కమిషన్ లో పని చేసే కొందరు ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరి వలన క్రైస్తవులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని క్రైస్తవ ఐక్యవేదిక జనరల్ సెక్రటరీ బైనగిరి జాషువా డేనియల్ ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీ కమిషన్ లో పని చేసే పలువురు ఉద్యోగుల వైఖరిని ఖండిస్తూ, బుధవారం ఉదయం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు క్రైస్తవ ఐక్య వేదిక ప్రతినిధులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక జనరల్ సెక్రెటరీ జాషువా డానియల్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవుల ప్రయోజనార్థం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. పాస్టర్లకు గౌరవ వేతనం, క్రైస్తవుల రక్షణ నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఈ విధంగా క్రైస్తవులకు మేలు చేస్తుంటే కమిషన్ లోని కొందరు ఉద్యోగులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వివిధ క్రైస్తవ సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏపీ స్టేట్ మైనార్టీ కమిషన్ కార్యాలయంలో అవసరమైన ఆధారాలతో కూడిన ఫిర్యాదును అందజేసినట్టు చెప్పారు. బాధ్యులపై చర్యలకు కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. నవంబర్ 25.2025 న తమకు ప్రాణ భయం ఉన్నదని పేర్కొంటూ, కొందరు కమిషన్ కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారని చెప్పారు. విచారించి తగు చర్యలు తీసుకోవాలంటూ, కర్నూలు పోలీసులను ఆదేశించినట్లు చెప్పారు. కమిషన్ ఇచ్చిన ఆదేశాలను సెక్రటరీ తొక్కి పెట్టారని మండి పడ్డారు. ఇది ఓ మచ్చు తునక మాత్రమేనని అన్నారు. కమిషన్ ఇచ్చిన చట్ట బద్ధమైన ఆదేశాలను అమలు చేయకుండా ఉండటం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఇలా వ్యవహరించటం కమిషన్ ను అవమానించడంతో పాటు క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీయటమేనని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావటమే లక్ష్యంగా సదరు ఉద్యోగులు పని చేస్తున్నారా అన్న అనుమానం కలుగుతోందని ఆరోపించారు. దేవుడు కరుణించినా, పూజారి వరం ఇవ్వటం లేదు అన్న చందంగా పరిస్థితి మారిందని అన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం స్పందించి క్రిస్టియన్ కమిషన్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉంటుందని సూచించారు. క్రిస్టియన్ మైనార్టీ నాయకులు, రాజకీయ వ్యూహ కర్త తాళ్లూరి జయ ప్రశాంత్ మాట్లాడుతూ, మైనార్టీ కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకుండా కమిషన్ లోని గత ప్రభుత్వ హయాంలో నియమించబడిన పలువురు ఉద్యోగులు తీవ్రంగా జాప్యం చేస్తున్నారని, దీని వలన ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ పర్వదినా న్ని జరుపుకునే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మైనార్టీ మినిస్టర్ లను కలిసి సమస్యను వివరిస్తామని చెప్పారు. క్రిస్టియన్ మైనార్టీ నాయకులు అబ్రహం మాట్లాడుతూ, దీర్ఘ కాలంగా క్రైస్తవుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కమిషన్ లోని పలువురు ఉద్యోగులు వాటిని పరిష్కరించకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో క్రైస్తవ ఐక్య వేదిక జేఏసీ సభ్యులు రోశయ్య, శ్యామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి చీఫ్ విప్ జీవీ రూ.10 లక్షల విరాళం



వినుకొండ మేజర్ న్యూస్ : అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి చెక్కు అందజేతభావితరాలకు రాష్ట్ర చరిత్ర, మహనీయుల గురించి తెలిసేలా ఏర్పాట్లు: జీవీరాజధాని అమరావతిలో రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయనున్న పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు వ్యక్తిగతంగా రూ. 10 లక్షల విరాళం ప్రకటించారు. బుధవారం ఈ మేరకు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి రూ. 10 లక్షల చెక్కును అందించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 6.8 ఎకరాల స్థలాన్ని కేటాయించి, అమరజీవి 58 రోజులు దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమైన విషయమన్నారు. భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా స్మృతి వనాన్ని తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో తనవంతుగా ఏదైనా చేయాలని విరాళం అందించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు ప్రజలగుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారన్న జీవీ ఆయన త్యాగం వల్లే తెలుగువారి ఉనికికి గుర్తింపు, గౌరవం, మర్యాదలు లభించాయన్నారు. ఆ మహనీయుని స్మృతిని కలకాలం నిలిపేలా, ఆయన ఆశయాలు తరతరాలకు అందించేలా అమరావతిలో స్మృతివనం ఏర్పాటు చారిత్రక అవసరంగా కూడా పేర్కొన్నారు. ప్రపంచపటంలో ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపునిచ్చేలా అమరావతి రూపుదిద్దుకుంటోందని, అదే క్రమంలో చారిత్రక, సాంస్కృతిక, వారసత్వ సంపదలకు ప్రతీకగా నగర నిర్మాణం సాగుతుండడం సంతోషించాల్సిన విషయమన్నారు. తెలుగుజాతికి వెలుగుబాటలు చూపిన స్ఫూర్తిప్రదాతలకు గౌరవం ఇవ్వడం అంటే, అది రాష్ట్రానికే గౌరవమని స్పష్టం చేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

# ఆర్టిఐ ద్వారా వినుకొండ స్మశాన వాటికల సమాచారం తెలియజేయాలని అడిగిన కొడిగేటి నాగశ్రీను రాయల్



**వినుకొండ మేజర్ న్యూస్** : వినుకొండ పట్టణం, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ఆధ్వర్యంలో, వినుకొండ పట్టణంలో గల స్మశాన వాటికలు ఎన్ని, వాటికి కేటాయించిన స్థల వివరాలను తెలియచేయగలరు అని సమాచార హక్కు చట్టం ద్వారా తెలియ చేయగలరు అని వినుకొండ వీ=ా కి మరియు వినుకొండ మున్సిపల్ మేనేజర్ కి ఇవ్వడం జరిగింది. అధికారులు స్పందిస్తూ వారి రికార్డులో ఉన్న సమాచారాన్ని తెలియచేస్తాం అని తెలపడం జరిగింది. అనంతరం నాగశ్రీను రాయల్ మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో స్మశానం విషయంలో పట్టణ ప్రజలు బాగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తన దృష్టికి వచ్చిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చి అన్యాక్రాంతం అయిన స్మశాన వాటికల స్థలాన్ని ప్రభుత్వం పరిశీలించి ఆక్రమించిన స్థలాన్ని తిరిగి స్మశాన వాటికకు కేటాయించి సరైన సదుపాయాలు కల్పించాలి అని కోరారు. ఈ సమస్యను గౌరవ శాసనసభ్యులు జి వి ఆంజనేయులు దృష్టికి మరియు =ఙూ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, స్మశాన వాటిక కోసం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి, ఎవరు అయినా దాతలు స్థలాన్ని ఇవ్వడానికి ముందుకు వస్తే స్మశాన వాటికకు నిధులు కేటాయించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పట్టణం జనసేన పార్టీ అధ్యక్షులు పఠాన్ ఈసూబ్ , నియోజకవర్గ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు , పార్టీ నాయకులు నంది కొండలరావు , కామిశెట్టి కిశోర్ , తుమ్మ అనిల్ కుమార్ , ఇల్లా పోలరాజు , సిద్ది అనిల్ కుమార్ , శావల్యపురం మండల అధ్యక్షులు అడపాల అనిల్ కుమార్ , నడిగడ్డ ఉప సర్పంచ్ యర్రబోతుల రామకృష్ణ , గుంటి ఆంజనేయ స్వామి దేవస్థానం బోర్డు సభ్యులు కొంజేటి లక్ష్మణరావు , బొల్లాపల్లి మండల ఉపాధ్యక్షులు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు , వినుకొండ మండల కార్యదర్శి గణప రమేష్ , గోపి మరియు తదితరులు పాల్గొన్నారు.

# నజీర్ అహ్మద్ రచనలు ఆదర్శనీయం



**తెనాలి, మేజర్ న్యూస్ :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనా సేవలను తన పరిశోధనాత్మక గ్రంథాల ద్వారా తెలియపరిచిన సయ్యద్ నజీర్ అహ్మద్ రచనలు యావత్ భారతదేశానికి ఆదర్శనీయమని వక్తలు కొనియాడారు. స్థానిక వహాబ్ చౌక్ గ్రంధాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన అల్లూరికి అండగా నిలచిన ఫజులుల్లా ఖాన్– షేక్ మదీనా పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ పసుపులేటి త్రిమూర్తి పాల్గున్నారు. అనంతరం పుస్తకావిష్కరణ చేసి తెనాలి నియోజకవర్గ టిడిపి పట్టణాధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్, వైఎస్సార్సిపి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రహీమా, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ మొహమ్మద్ ఇస్మాయిల్ భేగ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ జాకీర్, ఎపిడబ్ల్యూజెఎఫ్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్, కార్యక్రమ నిర్వాహకులు ఎస్ ఎస్ జహీర్ కు అందజేసారు. అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్–షేక్ మదీనా గ్రంథం ద్వారా చరిత్ర పుటల్లో మరుగునపడిన ఇద్దరు ముస్లిం యోధుల చరిత్రను తిరగరాసి ఈ తరానికి అందించిన గ్రంథకర్త సయ్యద్ నజీర్ అహ్మద్ ను త్రిమూర్తులు అభినందించారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వంలో డిప్యూటి కలెక్టర్ గా విధులు నిర్వహించిన ఫజులుల్లాఖాన్ సీతారమరాజుకు సహకరించారని అలాగే అదే ప్రభుత్వంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేసిన షేక్ మదీనా మన్యం వీరుడుకి తుపాకీ కాల్చడం నేర్పించ్చారన్న విషయాన్ని మహమ్మద్ ఖుద్దూస్ గుర్తు చేశారు. ప్రథమ భారత స్వాతంత్ర సంగ్రామంలో 1957 డిసెంబర్ 17న అమరులైన తొలి పత్రిక సంపాదకులు మౌలానా మహమ్మద్ భాకర్ స్మరణతో ఈ పుస్తక ఆవిష్కరణ చేసినట్లు ఎస్ఎస్ జహీర్ తెలిపారు. స్వతంత్ర సమరంలో ముస్లిం సోదరులు పాత్రలను గ్రంథం రూపంలో ప్రచురించిన నజీర్ అహ్మద్ గుంటూరు ప్రాంతానికి చెందినవారవ్వడం మనప్రాంతం చేసుకున్న సుకృతం అన్నారు.

# దివ్యాంగుల సేవలో జన చైతన్య సమితి




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** దివ్యాంగుల సేవలో జనచైతన్య సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని దివ్యాంగుల పట్ల ఎవరు చిన్న చూపు చూడకూడదని వారికి అన్నదానం చేయడం అభినందనీయమనిఆర్టీసీ టికెట్ ట్రాఫిక్ విశ్రాంత ఇన్స్పెక్టర్ గుడిపూడి హనుమంతరావు అన్నారు. జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని పరివర్తన చెవిటి,మూగ,మానసిక వికలాంగుల ఆశ్రమంలో పెదకూరపాడుకు చెందిన జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్వివిఎస్ వరప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఆపదంటే అక్కున చేర్చుకునే మనసున్న మహారాజు వరప్రసాద్ అని ఆయన పుట్టినరోజు పరివర్తన విభిన్న ప్రతిభావంతుల చిన్నారుల మధ్య జరపటం ఆనందంగా ఉందన్నారు. కుల, మత ప్రాంత విభేదం లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరించి ఆపదంటే సహాయానికి ముందుకు వచ్చే వ్యక్తి వరప్రసాద్ అని అన్నారు. జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ చెవిటి,మూగ, మానసిక వికలాంగులను ఎవరు చిన్న చూపు చూడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, పరివర్తన నిర్వహకులు కొరబండి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ముందుగా కేకు కట్ చేసి విభిన్న ప్రతిభావంతులకు తినిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మైనారిటీల అభ్యున్నతి పై ప్రభుత్వం దృష్టి సారించాలి
## ఏపీ ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ గుంటూరు పార్లమెంటరీ కమిటీ కన్వీనర్ ఖలీల్

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మైనారిటీలు వెన్నంటి ఉన్నారని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం గతంలో అమలు చేసిన పథకాలు పున' ప్రారంభించాలని ఏపీ ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ గుంటూరు పార్లమెంట్ కమిటీ కన్వీనర్ షేక్ ఖలీల్ కోరారు. తెనాలిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖలీల్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రంలో తొలిసారిగా మైనారిటీ లకు కో అప్షన్ సభ్యులుగా నామినేట్ చెయ్యటం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాట .చెయ్యటం తద్వారామైనారిటీ రుణాలు ద్వారా ఆర్థిక ఎదుగుదలకు కారణమైందనీ అన్నారు. రంజాన్ తోపా, దుఖాన్మ ఖాన్ షాధిఖానాలు అభివృద్ధి ఎంతో కృషి చేశారని అన్నారు. కాని నేడు కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్నా గతంలో ఇచ్చిన రంజాన్ తొాపాగాని, మైనారిటీ దుల్హన్ కు గతంలో ఇచ్చిన రూ 50 వేల నుండి రూ. 1 లక్ష పెంచుతామని చెప్పినా ఇప్పటివరకు ఆచరణలోనికి రాలేదని అన్నారు. మైనారిటీ.రుణాలు కూడ మంజూరు చేయడం లేదనీ, అర్భాటంగా గ్రాంట్ లోన్స్ వస్తున్నాయని అన్నారు కానీ అవి కూడా రాలేదని అన్నారు. పనులు జరుగుతు మధ్యలోఅగివున్న.షాదిఖానాలు. అలానే ఉండిపోయాయని తెలిపారు. సంవత్సరాలు గడుస్తున్నా, ఏ ఒక్క పదకం కూడా కార్యరూపందాల్చ లేదని అన్నారు. గతంలో మాదిరిగానే ముస్లిమ్ల పట్ల ఓటమి ప్రభుత్వంశద్ద చూపిస్తారనుకునీ కూటమి ప్రభుత్వాన్ని నమ్మి మైనారిటీలు ఎక్కువగా వున్న విజయవాడ పశ్చిమ నియెజకవర్గం బీజేపీ కు కెటాయించినా, రాష్ట్రం లొ 58నియెజకవర్గాలలొ మైనారిటీలు ఏక్కువుగా ఉన్నచోట్ల కూటమి అభ్యర్థులే గెలుపొందారు అన్న విషయం ప్రభుత్వం గమనించాలనీ అన్నారు. ఇప్పటికైనా రాబోయే రంజాన్పం డుగకు తోపా, దుల్హన్ పథకం, షాదిఖానాల అభివృద్ధి పనులు ప్రారంబించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మన ప్రియతమ నేత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైఎస్ షర్మిల రెడ్డి పుట్టినరోజు వేడుకలు వినుకొండ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బోయపాటి రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ సెల్ సీనియర్ నాయకులు పఠాన్ కరీముల్లా ఖాన్ , పల్నాడు జిల్లా అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షుడు పిడుగు విజయ్ కుమార్ , పల్నాడు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కందుల దేవా , వినుకొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి , ఎస్టీ సెల్ అధ్యక్షులు స్టీఫెన్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మణికంఠ తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్ షర్మిల రెడ్డి హార్దిక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## హెల్మెట్ లేకపోతే కఠినచర్యలు... ఎస్ ఐ శివరామకృష్ణ...



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు జాతీయ రహదారులపై రోడ్డు భద్రతను మరింత పటిష్టం చేయడానికి హెల్మెట్ లేకుండా జాతీయ రహదారిలో ప్రవేశం లేదు అనే నిబంధనను ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం యడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రమాదాల సమయంలో ప్రాణ రక్షణలో హెల్మెట్ ప్రాధాన్యత గురించి వివరించారు. హెల్మెట్ లేకుండా జాతీయ రహదారిలో ప్రయాణించడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణ భద్రతను కాపాడుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాసు



**దాచేపల్లి,మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం, పట్టణంలోని పలువురి కుటుంబాలను బుధవారం గురజాల మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయకర్త కాసు మహేష్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం తో మరణించిన నాయకులు, కార్యకర్తలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మండలం లోని తంగెడ గ్రామం లో ఇటీవల మరణించిన పార్టీ నాయకుడు ఉప్పుతోళ్ళ ఎల్లయ్య తండ్రి వీరయ్య పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరైన మహేష్ రెడ్డి వీరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ముత్యాలంపాడు గ్రామం లో ఇటీవల మరణించిన పార్టీ నాయకుడు అన్నపురెడ్డి వెంకటప్ప రెడ్డి ఇంటికి వెళ్ళిన మహేష్ రెడ్డి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అదే గ్రామంలో పార్టీ నాయకులు మేడా అంకిరెడ్డి తండ్రి మేడా వెంకటరెడ్డి మరణించడం తో వారి ఇంటికి వెళ్ళిన మహేష్ రెడ్డి వెంకటరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం దాచేపల్లి పట్టణంలోని 14 వ వార్డు లో రెండు రోజుల క్రితం అనారోగ్యం తో మరణించిన విప్లవ నాయకుడు కోలా త్యాగి రెడ్డి ఇంటికి వెళ్ళి, ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా త్యాగి రెడ్డి కుమారులు, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ పర్యటన లో మహేష్ రెడ్డి వెంట పార్టీ నాయకులు మందపాటి రమేష్ రెడ్డి, కొప్పుల సాంబయ్య, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి,కోట కృష్ణ, కందుల జాన్,షేక్ టామటా సుభాని, షేక్ జాకీర్ హుస్సేన్, ఎల్లయ్య,దేవళ్ళ వీరాస్వామి, షేక్ సత్తార్, కొమరాబత్తిన విజయ్, పరిమి బాబు, ముడి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**తెనాలి, మేజర్ న్యూస్ :** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం తెనాలి రూరల్ పోలీసులు పట్టుకున్నారు. తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కటేవరం కాల్వ కట్టపై డీసీఎం లారీలో 100 బస్తాల రేషన్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి వాహనంతో పాటు రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మండల పరిధిలోని పెదరావూరు గ్రామం ఎస్సీ కాలనీలోని ఓ రేషన్ దుకాణం వద్ద అక్రమంగా తరలిస్తున్న 19 బస్తాల రేషన్ బియ్యం, వాహనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యం అక్రమంగా రవాణా సహించేది లేదని రూరల్ సీఐ నాయబ్ రసూల్ పేర్కొన్నారు.

## క్రీస్తు మార్గం అనుసరణీయం. ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ప్రపంచానికి క్రీస్తు మార్గం అనుసరణీయమని, ఆయన బోధనలు సమ కాలీనమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బండి శ్రీనివాసరెడ్డి పేర్కొ న్నారు. బుధవారం కార్యాలయ ఆవర ణలో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రేమ, శాంతి,క్షమ క్రీస్తు చూపిన మార్గన్నారు. సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. డిఐఎస్ఓ విజయ్ కుమార్ వాక్య పరిచర్య గావించారు. డిఎల్డిఓ వై రాజగోపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ శేఖర్ బాబు , మండల పరిషత్ పరిపాలన అధికారి టి శ్రీనివాసరావు, ఏఈపిఆర్ రామ్ మోహన్ సింగ్, అందరు మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయంల సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం అడ్డుకున్న మున్సిపల్ అధికారులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** అనధికారికంగా నిర్మించిన భవన్ స్లాబ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు బుధవారం పగులగొట్టారు. స్థానిక ముత్యంశెట్టి పాలెంలోని ఆంధ్ర రత్న రోడ్డులో ఓ అపార్ట్మెంట్ నిబంధనలకు విరుద్ధంగా ఫ్లోర్స్ నిర్మిస్తున్నారు. సదరు భవనం యజమానికి మున్సిపల్ అధికారులు నోటీసులు అందించారు. అయినప్పటికీ నిర్మాణ పనులు యథావిధిగా జరుగుతున్నాయి. పనులను బుధవారం మున్సిపల్ అధికారులు అడ్డుకుని పిల్లర్లు వేసేందుకు ఏర్పాటు చేసిన వాటిని తొలగించారు. జి ప్లస్ త్రీ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామని అంతకు మించి ఫ్లోర్స్ నిర్మాణం చేస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారిణి వాణి తెలిపారు. నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు
## పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు,ఇతర వాహనాల యజమానులు, డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ నరహరి నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు.పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ట్రాఫిక్ ఎవర్నెస్, ఏంటి డ్రగ్స్, ఆన్లైన్లో జరుగుతున్న మోసాలు,గురుంచి మరియు ప్రత్యేకంగా మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ పట్టణంలోని కూరగాయల మార్కెట్ కి వచ్చే వినియోగదారులు బైకులు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తే చట్టపరమైన తీసుకుంటామని హెచ్చరించారు..బైకులు ఎక్కడ పెడితే అక్కడ పార్కింగ్ చేయటం వల్ల నడుచుకుంటూ వచ్చే పాదాచార్లకు మహిళలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని దాని దృష్టిలో పెట్టుకొని కూరగాయల వ్యాపారులు నడుచుకోవాలని సీఐ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై పవన్. కానిస్టేబుల్లు తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పారదర్శకంగా జరగాలి
## సర్వే పై ఒకరోజు శిక్షణలో ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేను సచివాలయ సిబ్బంది అందరూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా , అన్ని కుటుంబాలను కవర్ చేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం లో జరిగిన జరిగిన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 18 నుండి రాష్ట్రవ్యాప్తంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సర్వేకి సంబంధించి మండలంలోని అన్ని సచివాలయంల సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమంను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 జనవరి 12 లోపు ఈ సర్వే ను పూర్తి చేయవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు.పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అగ్రికల్చరల్ అసిస్టెట్లు, మహిళా పోలీసులు, వీఆర్వోలు, ఏఎన్ఎంలు, సర్వేయర్లు, వెటర్నరీ అసిస్టెంట్లు,ఎనర్జీ అసిస్టెంట్లకు శిక్షణ నిర్వహించారు.పాకాల పాడు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇటీవల నూతనం గా బాధ్యతలు చేపట్టిన మండల జీ ఎస్ డబ్ల్యు ఎస్ డిప్యూటీ ఎంపిడిఓ ఏ కిషోర్ బాబు ఈ శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# వైద్యరంగంలో పరిశోధనలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

- ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్
- ఎయిమ్స్ లో అనుసంధాన్ దివస్-2025 నాల్గవ వార్షిక పరిశోధనా దినోత్సవం





**మంగళగిరి, మేజర్ న్యూస్:** వైద్యరంగంలో పరిశోధనలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటివని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సీఈఓ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి ఆవరణలోని ఆడిటోరియంలో బుధవారం అనుసంధాన్ దివస్-2025 నాల్గవ వార్షిక పరిశోధనా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సీఈఓ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ మాట్లాడుతూ... వివిధ జబ్బులపై అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో వైద్య విద్యార్థులు పరిశోధనలు చేస్తే భవిష్యత్తులో వారు మంచి వైద్య నిపుణులుగా సేవలు అందించవచ్చునన్నారు. ఎయిమ్స్ మూడు ప్రధాన స్తంభాలపై పనిచేస్తుందన్నారు. వైద్య విద్య, పరిశోధనలతో పాటు రోగి సంరక్షణే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి రంగాల్లో గణనీయమైన పరిశోధనలు చేపడుతున్నామని, అలాగే రక్త హీనత, సికిల్ సెల్ వ్యాధి వంటి సాధారణ, ప్రాంతీయ సంబంధిత ప్రజారోగ్య సవాళ్లపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. మంగళగిరి ఎయిమ్స్ దక్షిణ భారతదేశంలోని ప్రముఖ ఎయిమ్స్ సంస్థల్లో ఒకటిగా అవతరించిందన్నారు. 2019లో వైద్య సేవలు ప్రారంభమైన నాటి నుంచి సగటున రోజుకు 3,500 మంది రోగుల చొప్పున 30 మిలియన్ల ఓపిడి సేవలు అందించినట్లు తెలిపారు. ఏపీ మాజీ డిఎంఈ, ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి మాట్లాడుతూ నెలవారీగా 80కు పైగా పరిశోధన ప్రతిపాదనలు ఎథిక్స్ కమిటీకి సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ పరిశోధనా పత్రాలు సమర్పించిన వైద్య విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ (పరిశోధన) ప్రొఫెసర్ డాక్టర్ జాయ్ ఎ ఘోషల్ , ఏపీఎంసీ అబ్జర్వర్ డాక్టర్ గోపాలన్, సోమనాథ్ బసు, డాక్టర్ మోనికా బహల్, డాక్టర్ అరుణ్ భట్ లతో పాటు సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా లో రబీ సీజను కు సరిపడా యూరియా నిల్వలు
## జిల్లా వ్యవసాయ అధికారి యమ్. పద్మావతి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** రబీ 2025-26గాను, జిల్లాలోని అన్ని పంటలకు 55840 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు అవసరంగా గుర్తించి పంపిణీకి ప్రణాళికలు రాష్ట్ర వ్యవసాయ సంచాలకులవారికి పంపడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి యమ్. పద్మావతి అన్నారు. 2025వ సంవత్సరం అక్టోబర్ నెల మొదటి తేదీకి 1770 మెట్రిక్ టన్నుల ఏరియా ప్రారంభ నిలవలు అందుబాటులో ఉందన్నారు. 2025 సంవత్సర అక్టోబర్ నెల ఒకటో తేదీ నుండి డిసెంబర్ నెల 31 తేదీ వరకు 24 వేల 996 టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటికే 31 వేల 978 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు. ఈ డిసెంబరు ఆఖరికి ఇంకను ఐదువేల మెట్రిక్ నెల యూరియా జిల్లాకు రానుందన్నారు. అలాగే జిల్లాలో 2025 అక్టోబర్ ఒకటవ తేదీ నుండి ఈ డిసెంబర్ నెల 17వ తేదీ వరకు రాష్ట్రంలో మొత్తం 194009 మెట్రిక్ యూరియా విక్రయాలు జరిగాయన్నారు. ఈనెల 17వ తేదీ నుండి రాబోయే 21 రోజులుగాను 9,000 మెట్రిక్ టనాల యూరియా అవసరం కాక ప్రస్తుతం 12,569 మెట్రిక్ టన్నుల యూరియాను కో-ఆపరేటివ్ సొసైటీలలో, ఆర్ ఎస్ కే లలో మార్క్ఫెడ్ గోదాముల్లో, రిటైల్ హోల్సేల్ మరియు కంపెనీ గోదాముల్లో ఎరువును రైతాంగానికి అందుబాటులో వచ్చామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదన్నారు. దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాలు ఉత్పత్తి చేయుచున్నామన్నారు. అలాగే విదేశాలనుండి కూడా అవసరమైన యూరియా దిగుమతులు సంతృప్తి కరంగా ఉన్నాయన్నారు. కనుక రాబోయే పంట కాలం లో కూడా యూరియా కు ఎటువంటి కొరత రాదన్నారు. నూతనంగా రూపొందించి బడిన సాంకేతికంగా అభివృధి పరచిన నానో యూరియా, నానో డి.ఎ.పి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సాహిస్తుందన్నారు. కావున, రైతులు ఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తా పై ముద్రించిన ఎం.ఆర్.పి ధరలను చూసుకుని, దాని ప్రకారము పైకము చెల్లించి, తప్పని సరిగా డీలరు నుండి రసీదు పొందాలన్నారు.ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా,ఎరువులను మళ్లింపుచేసిన, ఎం ఆర్ పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించిన ఎడల, వారి యొక్క లైసెన్స్ లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారంవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# డిశంబర్ 21, 22 తారీఖులలో వివా వివిఐటీయు 2కే25-26

**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి నందు డిశంబర్ 21, 22 తారీఖులలో జాతీయస్థాయి యువజనోత్సవం వివా వివిఐటియు 2కే25-26 నిర్వహించనున్నట్లు వివిఐటి విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న అపరిమిత సామర్థ్యాలు మరియు అంతర్గత శక్తిని గ్రహించాలని తెలియపరిచే విధంగా యువర్ పొటెన్షియల్ ఈజ్ ఎండ్ లెస్ ద మ్యాజిక్ ఈజ్ ఇన్ యు అనే నినాదంతో యానిమి ఇన్ ద స్ట్రీట్ ఆఫ్ చైనా నేపథ్యంలో ఈ యువజనోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్ (శాక్) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించు, ఈ వేడుకలో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత, నైపుణ్యం, కళాత్మకతను వెలికితీసే విధంగా సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక విభాగాలలో 93 అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ యువజనోత్సవానికి సంబంధించిన ప్రచారప్రతులను విద్యార్థులతో కలసి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, రిజిస్ట్రార్ డా॥ వై. మల్లికార్జునరెడ్డి, విడుదల చేశారు. శాక్ విద్యార్థి తనువుద్ధి నవ్య మాట్లాడుతూ, వివిఐటి నిర్వహించు యువజనోత్సవం వివా వివిఐటియూ కు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, రెండు రోజులపాటు నిర్వహించు ఈ వేడుకలు విశ్వ విద్యాలయంలోని ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి, అప్పా స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థుల సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. యువజనోత్సవంలో



పాల్గొను విద్యార్థులు వివావివిఐటియు.కామ్ వెబ్సైట్ నందు వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. యువజనోత్సవంలో పాల్గొనే విద్యార్థుల కు గుంటూరు, విజయవాడ, తెనాలి ప్రాంతాల నుండి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డా కే గిరిబాబు, అడ్మిషన్స్ డైరెక్టర్ డా సి ఉదయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రజనీకాంత్ తండ్రికి
## అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** హైదరాబాదులో కనుమూసిన టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ వెల్లలచెరువు రజనీకాంత్ తండ్రి సాంబశివరావు (80) భౌతికకాయానికి బుధవారం గుంటూరులో పలు రంగాల ప్రముఖులు, జర్నలిస్టులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. సాంబశివరావు సుదీర్ఘకాలం పి అండ్ టి, బిఎస్ఎన్ఎల్ లలో పలు కార్మిక, ఉద్యోగ సంఘాల ఉద్యమాల్లో ప్రధాన భూమిక పోషించారు. శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, భాష్యం ప్రవీణ్, గల్లా మాధవి, నెడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కుటుంబ సన్నిహితుడు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, సిపిఎం నేతలు వై.వెంకటేశ్వరరావు, ఈదా మాధవరెడ్డి, నేతాజీ, నళినీకాంత్, రమాదేవి, ప్రమీల, జనసేన నేత బోనబోయిన శ్రీనివాసరావు, సిపిఐ నేతలు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జంగాల అజయ్ కుమార్, సహచర జర్నలిస్టులు ఎంబిజి తిలక్, శ్రీనివాస్, రవీంద్ర, గిరి తదితరులు సాంబశివరావు భౌతికకాయాన్ని సందర్శించి, ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# ఆ స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని మనసారా కోరుకుంటున్నాను
## - శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు "ప్రపంచ పెన్షనర్స్ రోజు" సందర్భంగా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ - పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్ల సన్మాన కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, 75 సంవల వయస్సు నిండిన 1000 చంద్ర దర్శనములు (పూర్ణిమలు) దర్శించిన పుణ్యాత్ములకు (అనగా 83 సంవల 4 నెలలు నిండిన) 'వరల్డ్ పెన్షనర్స్ దే" సందర్భముగా సన్మానం చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో 75 సంవత్సరాలు నిండిన వారికి, 83 సంవత్సరాల నాలుగు నెలలు నిండి సేవా కార్యక్రమాలు ద్వారా ఇక్కడికి వచ్చిన అందరికీ ఆ భగవంతుడు మీ అందరికీ సంపూర్ణ ఆరోగ్యం, ఆయుష్, కుటుంబంలో అందరూ రావాలని కోరుకుంటూ. 20వ తేదీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఎదురుగా జరగబోయే ఆ దేవదేవుని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరగబోవు సందర్భంగా ఆ స్వామివారి ఆశీస్సులు మీ అందరిపై ఉండాలని నేను మనసారా కోరుకుంటూ. ప్రతి ఎంప్లాయ్ కి రిటైర్మెంట్ అనేది ఎప్పుడైనా ఉండేది. రిటైర్మెంట్ తర్వాత వారి యాక్టివిస్ అన్ని ఉద్యోగంలో ఉన్నప్పుడు కలిసిమెలిసి పనిచేసి ఉంటారు. ఈ సమయంలో మీకు కొడుకులు, కూతుళ్లు, మనవళ్ళు, మనవరాలళ్ళు ఉన్నత చదువులు చదివి వివిధ ప్రదేశాల్లో ఉద్యోగాలు చేసే వాళ్ళు ఉంటారు. ఇన్ని సంవత్సరాలు జాబు చేసి, ఇన్ని సంవత్సరాలు కలిసి మెలిసి ఉండేందుకు సమయం రావాలి, ఆ సమయమే ఈరోజు ఫెన్షనర్స్ రోజు అన్ని చాట్ల జరుపుకుంటున్నారు. ఇది అరుదైన సంఘటన. పిడుగురాళ్ల ఒక ఇంపార్టెంట్ అయిన టౌన్ ఇక్కడ అన్నీ కార్యక్రమాలు జరుపుకోవటానికి కళ్యాణ మండపం కట్టుకున్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ కళ్యాణ మండపంనకు కొంత ఫండ్స్ ఇవ్వటం జరిగింది. ఇప్పుడు మీరు చెబుతున్నారు శంకుస్థాపన మీరే చేశారు, ప్రారంభోత్సవం మీరే చేశారని, ఈ కార్యక్రమం పెట్టుకున్నందుకు విజయవంతం అయినందుకు నేను మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. ఈ వయసులో మీరు ముఖ్యంగా చూసుకోవాల్సింది ఆరోగ్యం, ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా, కుటుంబ సభ్యులతో ప్రేమానుబంధాలు పెంచుకుంటూ, ఉన్న సమయాన్ని బోరు కొట్టకుండా ఆనందంగా ఆహ్లాదకరంగా గడపాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల కుటుంబ సభ్యులు, కోటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# వినియోగదారుల వారోత్సవాలు జయప్రదం చేయండి
## నవ్యాంధ్ర కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కె కుమార్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా వ్యాప్తంగా 18 నుంచి 24 వరకు జరగబోయే జాతీయ వినియోగదారుల వారోత్సవాలను జయప్రదం చేయాలని నవ్యాంధ్ర కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కె కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్నాడు జిల్లాలో ఈ నెల 18 నుంచి 24 వరకు జరగబోయే దినోత్సవ సందర్భంగా వినియోగదారుల హక్కులు విది విధానాలపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు ఈనెల 18 నుంచి 24 వరకు జరగనున్నాయని వీటిలో కళాశాలలు, స్కూల్స్ హోటల్స్, పెట్రోల్ బంక్ ల్లో, గ్యాస్ ఏజెన్సీ ప్రాంతాల్లో, సినిమా థియేటర్ల దగ్గర ఆస్పత్రులు తదితర ప్రాంతాల్లో సదస్సులు నిర్వహించి వస్తు సేవల లోపాలు (వస్తువులపై ముద్రించిన ధర కన్నా ఎక్కువ అమ్మడం) ఉచిత ఆఫర్లు ఇవ్వక పోవడం, నాణ్యతలో తేడాలు గుర్తించి వ్యాపారుల వద్ద వినియోగదారుడు ఏవిధంగా నష్టపోతున్నాడు, కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకి బిల్లు అడిగి తీసుకోమని, ఒకవేళ నష్టం జరిగితే కన్స్యూమర్ కోర్ట్ లని ఆశ్రయించి ఫిర్యాదు ఎలా చేయాలి రూ. 20 లక్షల వరకు అయితే జిల్లా స్థాయి కోర్ట్ లని రూ. 20 లక్షలు నుంచి అయితే రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి కోర్టులను ఎలా ఆశ్రయించాలి అనే అంశంలపై వినియోగదారులకు అవగాహన పరుస్తామని, ఉచిత ఫిర్యాదుల కోసం 1915 లేదా 1800114 000 టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించి న్యాయం పొందవచ్చునని మీడియా సమావేశంలో మాట్లాడుతూవచ్చారు.

# స్టెనో-కమ్-టైపిస్ట్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు శాశ్వత లోక్ అదాలత్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన స్టెనో-కమ్-టైపిస్ట్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎల్ఎస్ఏ చైర్మన్- కమ్ - ప్రిన్సిపల్ జిల్లా జడ్జి బి. సాయి కల్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టెనో-కమ్-టైపిస్ట్ పోస్టును ఓపెన్ కేటగిరీలో భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, ఇంగ్లీష్ షార్ట్‌హ్యాండ్ లో హయ్యర్ గ్రేడ్, ఇంగ్లీష్ టైప్‌రైటింగ్ లో హయ్యర్ గ్రేడ్ కలిగి ఉండాలని చెప్పారు. షార్ట్‌హ్యాండ్, టైప్ రైటింగ్‌లో హయ్యర్ గ్రేడ్ ఉన్న అభ్యర్థులు లభ్యం కాకపోతే, లోయర్ గ్రేడ్ ఉన్న వారిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎం.ఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ కోర్స్, కంప్యూటర్లు, ఇ మెయిల్‌లో నైపుణ్య సర్టిఫికెట్లు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. నెలవారీ రూ. 25,220/- (పీఆర్సీ2022 ప్రకారం) ఏక మొత్తంగా వేతనం ఉంటుందని, నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థి 18 సంవత్సరాలు పూర్తిచేసి, 42 సంవత్సరాలు పూర్తికాకుండా వయో పరిమితి ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు వయో సడలింపు వర్తిస్తుందని, దివ్యాంగులు, మాజీ సైనికులకు నిబంధనల ప్రకారం 10 సంవత్సరాలు వయో సడలింపు ఉంటుందని చెప్పారు. స్టెనో - కమ్ - టైపిస్ట్ పోస్టుకు షార్ట్‌హ్యాండ్ ట్రాన్స్‌క్రిప్షన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మౌఖిక ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఛైర్మన్, డీఎల్ఎస్ఏ-కమ్-ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, గుంటూరు వారికి ప్రత్యక్షంగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా సమర్పించాలని, నిర్ణీత ప్రోఫార్మా ప్రకారం దరఖాస్తు పత్రం, ఒక సెట్ స్వీయ ధృవీకరించిన ఫోటో, విద్యా, సాంకేతిక అర్హతల ఫోటోకాపీలు, సరిపడా తపాలా స్టాంపుతో కూడిన స్వీయ చిరునామా కవర్‌ను జతచేసి జనవరి 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అందేలా పంపాలన్నారు. నిర్ణీత గడువు తేదీ తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించడం జరగదని, పరిగణనలోకి తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు. తపాలా లేదా ఇతర సేవల వల్ల కలిగే ఆలస్యానికి ఈ కార్యాలయం ఎలాంటి బాధ్యత వహించదన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు ఉండవని స్పష్టం చేశారు. నైపుణ్య పరీక్ష (స్కిల్ టెస్ట్), మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించబడే ప్రదేశానికి అభ్యర్థులు కనీసం 1 గంట ముందుగా హాజరుకావాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు అందిన పక్షంలో, అర్హతల ఆధారంగా వాటిని షార్ట్‌లిస్ట్ చేసే హక్కు డి.ఎల్.ఎస్.ఏ చైర్మన్ కు ఉందని, దరఖాస్తులు పరిశీలించిన అనంతరం అర్హులైన అభ్యర్థు లకు స్కిల్ టెస్ట్, మౌఖిక ఇంటర్వ్యూకు హాజరుకావాల్సిన తేదీ, సమయాన్ని తెలియజేస్తూ రిజిస్టర్డ్ పోస్టు/ వాట్సాప్ / ఇ -మెయిల్ ద్వారా కాల్ లెటర్లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. స్టెనో-కమ్-టైపిస్ట్ పోస్టుకు నిర్వహించే స్కిల్ టెస్ట్‌కు అభ్యర్థులు తమ స్వంత టైప్‌రైటర్లను తీసుకురావాల ని, ఈ నియామకం పూర్తిగా తాత్కాలికంగా, కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకం నోటిఫికేషన్ ఇచ్చినందున, ఎటువంటి కారణం తెలియజే యకుండా, ముందస్తు నోటీసు లేకుండానే వ్యక్తి సేవలను ఎప్పుడైనా రద్దు చేసే అధికారం ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థి డి.ఎల్.ఎస్.ఏ చైర్మన్ తో కాంట్రాక్ట్ ఒప్పందంపై అంగీకార పత్రం సమర్పించాలని, స్కిల్ టెస్ట్, మౌఖిక ఇంట ఓర్వ్యూ ఓకు హాజరవ్వడానికి ఎలాంటి టీఏ/డీఏ చెల్లించడం జరగదని వివరించారు.

# ఆంజనేయ ప్రసాద్ సేవలు అభినందనీయం



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామ కార్యదర్శిగా ఆంజనేయ ప్రసాద్ అందించిన సేవలు అభినందనీయమని గ్రామ సర్పంచ్ మబ్బు శిరీష అన్నారు. ఆంజనేయ ప్రసాద్ కు ఇటీవల డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో ఆయనకు బుధవారం అభినందన, విడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నామా శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ వంగ నవీన్ రెడ్డి, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పంద్రంగి పానయ్య, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## మాజీ సీఎం వైయస్ జగన్ ను కలిసిన ఎమ్మెల్సీ ఏసురత్నం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వైయఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రస్తుత గుంటూరు జిల్లా ఎదురవుతున్న రాజకీయ పరిణామాలు, పార్టీ స్థితిగతులు, తదితర విషయాలపై చర్చించినట్లు తెలిసింది..

## మధు బాబు కు శుభాకాంక్షలు తెలియజేసిన యాగంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమింపబడి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న చిరుమామిళ్ల మధు బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మధుబాబు ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుండా ప్రయాణించిన ద్విచక్ర వాహనదారులకు వెయ్యి రూపాయలు జరిమానా సి ఐ వెంకట్రావు హెచ్చరిక



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే చర్యలు తీసుకుంటామని పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ సి ఐ వెంకట్రావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు గురువారం పిడుగురాళ్ల లోని ఐలాండ్ సెంటర్ వద్ద ద్విచక్ర వాహన దారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ..హెల్మెట్ లేకుండా ప్రయాణించిన ద్విచక్ర వాహనదారులకు రూ. 1000/- రూపాయలు జరిమానా జరిమాన విధిస్తామని తెలిపారు. హెల్మెట్ ధరించటం ద్వారా ప్రాణాలు సురక్షితమవుతాయి. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. హెల్మెట్ ప్రాణాలను కాపాడే ముఖ్యమైన వస్తువు అని రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది తలకు గాయపడటం వల్లనే ప్రాణాలు కోల్పోతున్నారని, దీనికి ప్రధాన కారణం హెల్మెట్ లేకపోవడమే అని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించే సమయంలో స్ట్రాప్/ క్లిప్ తప్పనిసరిగా వేయాలనే విషయాన్ని ప్రత్యేకంగా సూచించారు. ఈ ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు దుర్భర పరిస్థితులకు గురవుతున్నాయని హెల్మెట్ వాడితే ప్రమాదాల వద్ద ప్రాణాలను రక్షించుకోవచ్చు అని తెలిపారు.

## శిరస్త్రాణం తో సురక్షిత ప్రయాణం సీఐ హైమారావు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సురక్షిత ప్రయాణం శిరస్త్రాణం (హెల్మెట్ )ధరించడంతోనే సాధ్యమని సత్తెనపల్లి సర్కిల్ ఎస్ హెచ్ ఓ హైమారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ప్రధాన రహదారులపై సురక్షిత ప్రయాణం పై వాహనదారులకు ఆయన సిబ్బందితో కలిసి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ...చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై గోల్డెన్ అవర్స్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేదంటే ఎంవీ నిబంధనల ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు.

# వ్యభిచార గృహాలపై ఉక్కు పాదం సిఐ ప్రభాకర్వినుకొండ



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణం పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారు అన్న సమాచారం మేరకు వినుకొండ పోలీస్ స్టేషన్ సీ ఐ దీ ప్రభాకర్ , వారి సిబ్బంది అయిన ఔ ాౕ×, ఖ ఉదయలక్ష్మి మరియు ౢాజ4028, ౢాజ 3775 లతో కలిసి కారంపూడి రోడ్ లోని మువ్వల సత్యనారాయణ కు చెందిన రూమ్ నందు అనగా గ్రోమోర్ ట్రేడర్స్ పైన ఉన్న రూమ్ నందు రెయిడ్ చేసి అక్కడ వ్యభిచారం నిర్వహిస్తున్న ముడావత్ గోవిందమ్మ, భర్త గోపి, వయస్సు 35 సంవత్సరాలు, వెల్లటూరు గ్రామం, బొల్లాపల్లి మండలం మరియు ఆమె భర్త పోలా గోపి, తండ్రి అంకమ్మరావు, వయస్సు 25 సంవత్సరాలు, వినుకొండ పట్టణం అను వారులను మరియు విటులు అయిన గుడిపాటి శ్రీనివాసరావు, తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 29 సంవత్సరాలు, వినుకొండ పట్టణం మరియు షేక్ మునీఫ్, తండ్రి మహమ్మద్, వయస్సు 34 సంవత్సరాలు, వినుకొండ పట్టణం అను వారిని అదుపులోనికి తీసుకుని వారిని అరెస్ట్ చేయడం అయినది. మరియు బాధిత మహిళా అయిన పల్లపు రేణుక, భర్త కళాధర్, వయస్సు 39 సంవత్సరాలు, చిలకలూరిపేట అను వ్యభిచారం నిర్వహిస్తున్న ఆమెను అదుపులోనికి తీసుకుని ఆమెను అబ్జర్వేషన్ హోం కు పంపడం అయింది. కావున వినుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవ్వరు అయిన వ్యభిచారం గాని, పేకాటలు గాని, మరి ఎ ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కటినమైన చర్యలు తీసుకోనబడును అని ఈ సందర్భముగా వినుకొండ పోలీస్ స్టేషన్ జ × ప్రభాకర్ తెలియజేసినారు.

# ఫజలుల్లా ఖాన్ షేక్ మదీనా పుస్తకావిష్కరణ

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లూరికి అండగా నిలిచిన ఫజలుల్లా ఖాన్ -- షేక్ మదీనా పుస్తకావిష్కరణ కార్యక్రమం బుదవారం పట్టణంలోని సూఫీ మస్జిద్ నందు జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ.. ఆధునిక ఆయుధాలు, సుశిక్షితులైన సైన్యం కలిగిన బ్రిటిష్ ప్రభుత్వంతోతెలుగు ప్రజల విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గిరిజన ప్రజలను కూడదీసి పోరాడి, దేశ స్వాతంత్ర్యం కోసం 27 ఏళ్ల వయసులో బ్రిటిష్ తూటాలకు బలైన యోధుడు గురించి ఆయనతో పాటు అమరులైన గిరిజన నేతల చరిత్ర ప్రజల మదిలో వుంది. ఆమన్యం వీరుడికి ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనా కొండంత అండగా నిలిచారనీ, కొద్దిమంది పండితులకు, పరిశోధకులకు మాత్రమే తెలిసిన ఈ ముస్లిం యోధుల గురించి సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన 'అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లాఖాన్ – షేక్ మదీనా' పుస్తకంలో అనేక వివరాలు వున్నాయని మత సామరస్యానికి ప్రతీక గా నిలిచిన ఇటువంటి చరిత్రలు నేటి యువత తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ




కార్యక్రమంలో ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముజీబ్, జమాత్ ఏ ఉలేమా అధ్యక్షుడు హాఫిజ్ తాజుద్దీన్, సూఫీ మస్జిద్ ముతవల్లి షేక్ రజాక్, జమాత్ ఏ ఉలేమా సభ్యులు ముఫ్తీ అబ్దుల్ ఖదీర్, ముఫ్తీ మునీర్ , మౌలానా షరీఫ్, హాఫిజ్ అబ్దుల్ మజీద్, అబ్దుల్ రహీం, ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మున్నా, ఇర్షాద్, ఖాసిం సైదా,రఫీ, అమీర్ ఖాన్,అక్బర్ , కరిముల్లా, రవూఫ్, మాబు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా పేపై చర్చలో ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్, లూధరన్ మోడల్ హై స్కూల్, ఎస్ కే బి ఎం ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షా పేపై చర్చలో పాల్గొనటానికి అందరూ ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ఇది మనకు ఒక మంచి అవకాశం అని ప్రధానమంత్రి వర్యులు విద్యార్థులకు పరీక్షలపై ఒత్తిడి లేకుండా ఉండటం అనే విషయం పై సందేశమును అందించనున్నారని ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ము గా చేపడుతున్న వందరోజుల ప్రణాళికను పక్కాగా అమలుపరచి ప్రతిరోజు జరిగే స్లిప్ టెస్ట్ ల మార్కులను విద్యార్థులకు తెలియజేసి యాప్ లో నమోదు చేయాలని, విద్యార్థులందరూ తరగతులకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలు విద్యార్థులకు అందేల కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం విషయంలో రాజీ పడవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో గుంటూరు మండల విద్యాశాఖ అధికారి ఎస్ ఎం ఎం ఏ ఖుద్దుస్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ హెచ్ ఆర్ నిర్వహించవలసిన బాధ్యత సీనియర్ అసిస్టెంట్ లదే - డిఎంఎమ్ హెచ్ఓ



**గుంటూరు మెడికల్ మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంనుండి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ కు డా॥ కే.విజయలక్ష్మి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈ హెచ్ ఆర్) నిర్వహించవలసిన బాధ్యత సీనియర్ అసిస్టెంట్లదని, పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి, ఎటువంటి సమాచారం, సమస్య అయినా, ఈ - ఆఫీస్ ద్వారానే జిల్లా కార్యాలయానికి రావాలన్నారు. మెయిల్స్ ఉపయోగించరాదని, ఈ-ఆఫీస్ కు చేరిన సమాచారం మరియు సమస్యలను, 24 గంటలలో పరిష్కరించాలన్నారు. కార్యాలయం పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను వీలైనంత త్వరగా, భర్తీ చేయాలని, ఫార్మసీ నందు ఉన్న మందుల యొక్క ఎక్స్పైరీ డేట్ లను నాలుగు నెలల ముందు గనే గుర్తించి,ముందుగా(త్వరగా) ఎక్సపయిరి అయ్యే మందులను, పంపిణీ చేసుకోవాలని తెలియజేశారు. స్క్రబ్ టైఫస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దాని నివారణ చర్యలే ముఖ్యమన్నారు. ఆరుబయట నిద్రించకుండా ఉండుట, శరీరం పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించుట, గుబురుగా ఉన్న పొదలలోకి వెళ్లకుండా ఉండుట, మట్టిలోకి వెళ్ళేటప్పుడు రబ్బర్ బూట్లు ధరించుట, దోమతెరలు వాడుట, శరీరంపై నల్లటి మచ్చలు ఉంటే వెంటనే వైద్యున్ని సంప్రదించుట, జ్వరం, తలనొప్పి, ఒళ్ళు నొప్పుల లక్షణాలు రెండు మూడు రోజులకు మించి ఉంటే, వ్యాధి నిర్ధారణ పరీక్షలకోసం, తెనాలి జిల్లా వైద్యశాల మరియు జిజిహెచ్, గుంటూరు ను సంప్రదించి చికిత్స పొందవలెనని తెలియజేశారు.

## గురజాల నగర పంచాయతీ నుండి జంగమహేశ్వరం గ్రామాన్ని విడదీయమని ఎమ్మెల్యేకి వినతిపత్రం



**గురజాల మేజర్ న్యూస్ :**గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురం గ్రామాన్ని నగర పంచాయతీ పరిధి నుండి విడదీసి మళ్లీ గ్రామ పంచాయతీ గా ఏర్పాటు చేయవలసిందిగా MLA ని కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కమిషనర్ ని పిలిచి ప్రాథమిక నివేదికను తయారుచేసి ఉన్నత అధికారులకు పంపించవలసింద గా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాచేపల్లి నూతన ఎస్ ఐ గా ఖాసీం వలి




**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి నూతన ఎస్ ఐ గా ఖాసీం వలి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలి పల్నాడు జిల్లా వ్యాప్తంగా జరిగిన ఎస్ ఐ ల బదిలీల్లో భాగం గా ఖాసీం వలి దాచేపల్లి ఎస్ ఐ గా బదిలీ పై వచ్చారు. దాచేపల్లి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సౌందర్ రాజన్ ఇటీవల బదిలీ పై నర్సారావుపేట బదిలీ కావడంతో ఆ స్థానంలో ఖాసీం వలి ఇక్కడ కు వచ్చారు.

# స్వాతంత్రోద్యమంలో ముస్లింల త్యాగాలు మరువ లేనివి

## – డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లింల త్యాగాలు మరువ లేనివని, 1857 లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సమరంలో 6 లక్షలకు పైగా ముస్లిం వీరులు ప్రాణ త్యాగం చేశారని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. ఈనెల 17వ తేదీ గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ – షేక్ మదీనా పుస్తకావిష్కరణ కార్యక్రమానికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ నాటి బ్రిటిష్ ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టి పాలిస్తే నేడు మతోన్మాదులు మెజారిటీ వాదాన్ని ముందుకు తెచ్చి మైనారిటీల పట్ల వివక్ష చూపుతూ మరోసారి విభజన రాజకీయాలు చేస్తున్నారని వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ నసీర్ అహ్మద్ భారత సమాజంలో ముస్లిం త్యాగజనుల కృషిపై ఇప్పటికే 26 చారిత్రక గ్రంథాలను రచించి ప్రజలలో సోదర భావాన్ని పెంపొందించే%శీ%దుకు చేస్తున్న కృషిని అభినందించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్లమంది ముస్లింలు ఉన్నారని, అందులో 22 కోట్ల ముస్లిం జనాభాతో భారత్ 3వ స్థానంలో ఉందన్నారు. భారతీయత అంటే బహుళత్వం, వైవిధ్యమని గుర్తు చేస్తూ కుల, మత ప్రాంతాలకు అతీతంగా భారతీయులమని సగర్వంగా చెప్పుకునే వరకు ఐక్యంగా కృషి జరగాలన్నారు. ముస్లిం జనాభా వేగంగా పెరుగుతుందని మతోన్మాద శక్తులు పేర్కొనడాన్ని ఖండిస్తూ ముస్లిం జనాభా పెరుగుదల రేటు దళిత, గిరిజన వర్గాల జనాభా పెరుగుదల రేటుతో సమానంగా ఉందనేది వాస్తవమని వివరించారు. నిరక్షరాస్యత, పేదరికం జనాభా పెరుగుదలకు కారణమన్నారు .అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ బ్రిటిష్ కాలంలో తహసీల్ దారుగా పనిచేస్తున్న ఫజులుల్లా ఖాన్ గ్రామంలో హిందూ దేవాలయాన్ని నిర్మిస్తే ఆ గ్రామ ప్రజలు తమ ఊరికి ఫజులుల్లాబాద్ గా నామకరణం చేయడం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. కుల, మత ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టి, ప్రజలను విభజించడానికి స్వస్తి పలకాలని ఈ కర్తవ్య అమలు కోసం లౌకిక శక్తులు బలపడాల్సిన అవశ్యకత ఉందన్నారు. ప్రముఖ సాహితీ సంపాదకులు మోదుగుల రవికృష్ణ ప్రసంగిస్తూ అల్లూరి సీతారామరాజు బాల్యం నుండి జాతీయోద్యమ స్ఫూర్తిని పొంది దుర్భరమైన గిరిజనుల బాధలను గమనించి, విప్లవ వీరుడిగా మారి, బ్రిటిష్ వారికి ఎదురొడ్డి ప్రాణాలను అర్పించిన మహనీయుడని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు కి ఫజులుల్లా ఖాన్ మార్గదర్శిగా, షేక్ మదీనా శిక్షణ గురువుగా ఉండి తుపాకీ పేల్చడం నేర్పి అండదండలు అందించారని పేర్కొన్నారు. పుస్తక రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ ప్రసంగిస్తూ 30 సంవత్సరాల పాటు జర్నలిస్ట్ గా పనిచేసిన అనుభవం రచయితగా రాణించేందుకు తోడ్పడుతుందన్నారు. భారతీయులలో మత సహనం పెంపొందించడానికి, చారిత్రక విషయాల పట్ల అవగాహన కలిగించడానికి కృషి చేస్తున్నానని తాను రచించిన 26 గ్రంథాలలో కొన్ని 8 భాషల్లోకి అనువదించ బడ్డాయని వివరించారు. మిత్రుల ఆర్థిక సహకారం, సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని తన గ్రంథాలను ఉచితంగా గ్రంథాలయాలకు, విద్యాసంస్థలకు, పాఠకులకు అందిస్తున్నానని తెలిపారు. తొలుత మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ –షేక్ మదీనా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ ప్రజా గాయకులు, ప్రజా నాట్యమండలి సీనియర్ నేత గని మత సహనంపై ఆలపించిన గేయం సభికులను ఆలోచింప చేసింది. ఈ కార్యక్రమంలో హిందూ కళాశాల తెలుగు శాఖాధిపతి ప్రొ॥ యల్లాప్రగడ మల్లికార్జునరావు, ప్రొ॥ డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం, బ్రైట్ హరిజన్ చైర్మన్ ఎం.కె.ఎస్ మొహియుద్దీన్, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మగడ్డ చలపతిరావు, మానవత కార్యదర్శి కె. సతీష్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె.వి. చలపతిరావు, తెలుగు భాషోద్యమ నేత డా॥ వి. సింగారావు, పెద్ది సాంబశివరావు, కోవిడ్ ఫైటర్స్ నేత పఠాన్ అల్లా బక్షు, రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి తదితరులు ప్రసంగించారు.

# ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

## రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి – బి రవిబాబు



**ముప్పాళ్ళ మేజర్ న్యూస్ :** మండలంలో రైతు సేవ కేంద్రాల ద్వారా ఐదు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ముప్పాళ్ళ నార్నెపాడు,మాదల, రుద్రవరం, దమ్మాలపాడు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు బి రవిబాబు కోరారు.బుధవారం మండలంలో సాగుచేసిన వరి పంట కోతలు ఉధృతంగా సాగుతున్న వేళ మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తో కలిసి రామకృష్ణాపురం, మాదల గ్రామాలలో సందర్శించి రైతులతో మాట్లాడారు. 3278హెక్టార్లు వరి పంటను సాగు చేస్తున్నారని దానిలో ప్రస్తుతం 1520 హెక్టార్లు కోతలు అయిపోయినట్లు తెలిపారు. అదే విధంగా మండలంలో వరి సాగు చేస్తున్న రైతులు రైతులందరూ తమ యొక్క వరి పంటను 17% తేమ శాతం వచ్చేవరకు ఆరబెట్టుకుని ఆయా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల యందు గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంప్రదించినట్లయితే ప్రభుత్వము కల్పిస్తున్న కనీస మద్దతు ధర 75 కేజీలు బస్తాకు 1792 రూపాయలు పొందవచ్చని ఈ అవకాశాన్ని రైతులందరూ కూడా వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ సందర్భంలో రామకృష్ణాపురంలోని కొంతమంది రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించడానికి ముందుకు రావడం జరిగినది. అదేవిధంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాదల గ్రామ రైతులతో మాట్లాడుతూ వారికి దాన్యం యొక్క తేమ శాతాన్ని తెలుసుకోవడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ శేషుబాబు విఏఏ గోపి పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ పరిధిలో భద్రత పెంచేందుకు చర్యలు

## స్టేషన్ ను పరిశీలించిన దక్షిణ మధ్య రైల్వే జడ్ ఆర్ యు సి సి మెంబర్ కొంకా రాధ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రైల్వే స్టేషన్ పరిధిలో భద్రత పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, స్టేషన్ ఆధునికరణ వసతుల కల్పనకు కృషి చేస్తానని దక్షిణ మధ్య రైల్వే జెడ్ ఆర్ యు సి సి సభ్యులు కొంక రాధ అన్నారు. బుధవారం ఆమె పట్టణం పరిధిలోని రైల్వే స్టేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా



తెలుగుదేశం పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు కోటమి సభ్యులు పరుగులు రైల్వే మెంబర్ ను కలిసి స్వాగతించారు. అభివృద్ధికి సంబంధించిన వినతి వారు అందించారు. ఈ సందర్భంగా సభ్యురాలు కొంక రాధ స్టేషన్ లోని విశ్రాంతి ప్రాంగణాన్ని మంచినీటి కొళాయిలను పరిశీలించారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. రైల్వే స్టేషన్ జరుగుతున్న అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సారావు పేట పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు, నియోజవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు స్టేషన్ ను పరిశీలిస్తున్నామన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నికి వేగవంతంగా కృషి చేస్తామన్నారు. కూటమి నాయకులు వివరించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కూటమి నాయకులకు కొందరు కొన్ని సమస్యలను దక్షిణ మధ్య రైల్వే జెడ్ ఆర్ యు సి సి మెంబర్ కొంకా రాధా కి వినతిపత్రం అందించారు. రేపల్లె నుండి సత్తనపల్లి మీదుగా సికింద్రాబాద్ వెళ్లే ట్రైన్.,వికారాబాద్ నుండి సత్తెనపల్లి మీదుగా రేపల్లె వెళ్లే నైట్ టైం ట్రైన్ సత్తెనపల్లిలో ఆదే విధంగా చూడాలన్నారు. ప్రయాణికులు కూర్చునేందుకు సీట్ల సంఖ్యను పెంచాలని కోరారు.వెయిటింగ్ హాల్ ను ఏర్పాటు చేయాలన్నారు.ఫలక్నుమా ఎక్స్ప్రెస్, నర్సాపూర్ ఎక్స్ప్రెస్ లు సత్తెనపల్లి స్టేషన్లో ఆగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.రైల్వే ప్రాంగణంలో ఉన్న జిమ్ ను కళ్యాణ మండపాన్ని ఆధునికరించి, ఏసీ వంటి సౌకర్యాలను మెరుగుపరచాలని వారు కోరారు. కొంతమంది సామాన్య ప్రజలతోనూ, కూటమి నాయకులతోనూ మాట్లాడి సమస్యల పరిష్కా దిశగా పనిచేస్తామన్నారు.. స్టేషన్లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది సౌకర్యాల గురించి ఆరా తీశారు. వారికి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా వసతులు కలిపిస్తామని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలో శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని శ్రీ సిమెంట్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నూతనంగా తరగతి గది నందు ఏర్పాటు చేయనున్న టైల్స్ కొరకు, ప్రాథమిక పాఠశాల నందు వంట గది నూతన నిర్మాణం కొరకు శంకుస్థాపన చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల నందు పని చేస్తూ రాష్ట్ర విద్యాశాఖా మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారిచే అభినందనలు అందుకున్న షేక్ ఫిరోజ్ కి అభినందనలు తెలిపి యరపతినేని సన్మానం చెయ్యటం జరిగింది.

# రైల్వే క్రికెట్ జట్టుకు మార్గదర్శిగా డా॥ ప్రదీప్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు టఆర్ఎస్పిబిఊ భారతీయ రైల్వే సీనియర్ పురుషుల క్రికెట్ జట్టుకు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ ట్రైనర్ కం టీం మెంటార్గా డాక్టర్ ప్రదీప్ చిలుకను ప్రతిష్టాత్మకంగా నియమించి నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్లో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ { సీనియర్ డిసిఎం ఊగా విధులు నిర్వహిస్తున్న డా॥ ప్రదీప్ చిలుక 2017 బ్యాచ్ ఐ ఆర్ టి ఎస్ట ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్ } అధికారి. ఉన్నత స్థాయి పరిపాలన సేవలతో పాటు క్రీడాశాస్త్రంలో నైపుణ్యాన్ని సమన్వయ పరిచిన అరుదైన వ్యక్తిత్వానికి ఈయన నిదర్శనం.

# తూర్పు నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాం

## – ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఇప్పటికే గుంటూరులోని తూర్పు నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. బుధవారం మాయాబజార్ లో చేపట్టిన సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని గత ఐదేళ్లలో అభివృద్ధికి దూరం చేశారని తెలిపారు. మారుమూల ప్రాంతాలనే కాకుండా ప్రధాన రహదారులను సైతం పట్టించుకోలేదని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఇప్పటికే నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఈ క్రమంలో మాయాబజార్ రోడ్డును అభివృద్ధి చేసేందుకు ముందడుగు వేశామని చెప్పారు. ఈ రోడ్డులో వందల మంది మోటార్ వెహికల్ వ్యాపారులు, కార్మికులు పని చేస్తుంటారని, వీరిని సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. దీంతో మాయాబజార్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నామని వెల్లడించారు.

# ఆటో బోల్తా వ్యక్తి మృతి

**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం గంగిరెడ్డిపాలెం గ్రామం సమీపంలో బుధవారం జరిగిన ఆటో రోడ్డు ప్రమాదంలో న్యూ వెల్లంపల్లి గ్రామానికి చెందిన చిట్టి పొంగు గురవయ్య (65) చికిత్స పొందుతూ మృతి చెందాడు. పిడుగురాళ్ల మండలం న్యూ వెల్లంపల్లి అయ్యప్ప నగర్ గ్రామం నుండి మాచవరం మండలం చెన్నాయపాలెం గ్రామంలో కూలి పనుల కోసం వెళ్తున్న సమయంలో ఆటో బోల్తా పడటంతో గురవయ్యకు తలకు తీవ్ర



గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం పిడుగురాళ్ల ప్రైవేటు వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట తరలిస్తున్న సమయంలో మృతి చెందాడని బంధువులు తెలిపారు .